విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందిరి హక్కు...

PEN SATTA Telugu Daily



సంపుటి : 4 | సంచిక :79 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | ఆదివారం 9 ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool

## వైసీపీవి దిగజారుడు రాజకీయాలు

- నిమ్మల రామానాయుడు
- డీఎస్సీ నియామకాలను అడ్డుకోవడానికి వైసీపీ 356 పిటిషన్లు వేయించిందన్న నిమ్మల
- జగన్ అండ్ కో రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని మండిపాటు
- ఐదేళ్ల పాలనలో ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదో జగన్ చెప్పాలని డిమాండ్



**అమరావతి**

డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాలను అడ్డుకోవడానికి గతంలో 356 పిటిషన్లు వేయించిన వైసీపీ, ఇప్పుడు నిరుద్యోగుల పేరుతో ఆందోళనలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. పాలకొల్లు నియోజకవర్గంలో రూ.2 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఈరోజు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. డీఎస్సీపై వివరాలు 2లో..

## 'వికసిత్ భారత్' సాకారంలో యువతదే కీలక పాత్ర

- సవాళ్లే అవకాశాలుగా మారుతాయి
- నేర్చుకునే వాడు గెలుస్తాడు
- ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో ప్రధాని మోదీ
- ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రతిష్టాత్మక పురస్కారాల ప్రదానం
- స్వావలంబన అనేది వికసిత్ భారత్ అభివృద్ధికి పునాది





## చైనా మ్యాప్ వార్‌కు భారత్ గట్టి కౌంటర్

- అరుణాచల్‌లో 27 ప్రాంతాలకు అధికారిక పేర్లు
- అరుణాచల్ ప్రదేశ్‌లో 27 ప్రాంతాలకు అధికారిక పేర్లు ఖరారు
- సర్వే ఆఫ్ ఇండియా మ్యాపుల్లో పేర్లను చేర్చిన కేంద్ర ప్రభుత్వం

## గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు
# తిప్పికొట్టాలి

- చేసిన మంచిని చెప్పకపోతే, తప్పుడు ప్రచారమే నిజమనుకుంటారు: చంద్రబాబు
- టీడీపీ యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం శిక్షణా తరగతులు
- ప్రభుత్వ పథకాలు, మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచన
- డీఎస్సీపై ప్రతిపక్షం చేసిన దుష్ప్రచారాన్ని సమర్థంగా ఎదుర్కొన్నామని వెల్లడి
- పార్టీలో క్రమశిక్షణ తప్పితే జీరో టాలరెన్స్ విధానం ఉంటుందని హెచ్చరిక



**అమరావతి**

ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో 'గొడ్డలి పార్టీ' చేస్తున్న కుట్రలు, దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు. కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకే ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి. అలా చేయకపోతే, తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే ప్రమాదం ఉంటుంది. అందుకే చిన్నపామునైనా పెద్ద కర్రతో కొట్టాలి. గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి" వివరాలు 2లో..

## దేశ స్వాతంత్ర్యం కోసం బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేసిందేం లేదు



- నీతులు మాత్రమే చెబుతుంటారు
- స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించింది
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శ
- బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి భాగస్వామ్యం లేదు
- రాహుల్ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని ప్రశంస

## ఓటుకు ఈవీఎంలా.. బ్యాలట్ బాక్సులా?

మున్సిపల్, పంచాయతీ ఎన్నికలు

అతి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగనుంది

కోర్టు కేసుల్లో ఉన్న వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని సలహా

అదేవిధంగా ఈ స్థానిక సంస్థల ఎన్నికలకు బ్యాలట్ బాక్సులు ఉపయోగించాలా? లేక ఈవీఎంలు వాడాలా? అన్న విషయంపై కూడా అధికారులు చర్చ

ఎన్నికల తేదీ వచ్చేలోపే అంతా సిద్ధం చేసుకోవాలని ఎన్నికల కమిషనర్ ఆదేశం




**అమరావతి**

స్థానిక సంస్థల ఎన్నికల నగారా అతి త్వరలో మోగనుంది. దీనిపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అధికారులతో సమావేశమయ్యారు. 2021లో జరిగిన తీరును, ఇప్పుడు జరగనున్న విధానంపై చర్చించారు. కోర్టు కేసుల్లో ఉన్న వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని చెప్పారు. అదేవిధంగా ఈ స్థానిక సంస్థల ఎన్నికలకు బ్యాలట్ బాక్సులు ఉపయోగించాలా? లేక ఈవీఎంలు వాడాలా? అన్న విషయంపై కూడా అధికారులు చర్చించారు. ఎన్నికల తేదీ వచ్చేలోపే అంతా సిద్ధం చేసుకోవాలని ఎన్నికల కమిషనర్ ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ క్షణమైనా మున్సిపల్, పంచాయతీ ఎన్నికల నగారా మోగొచ్చని.. అధికారులు సిద్ధంగా వివరాలు 2లో..



## సరిహద్దులకు 1కి.మీ పరిధిలో విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయొద్దు

- కేంద్రం కొత్త మార్గదర్శకాలు జారీ
- ఎల్ఓసీ, ఎల్ఏసీ, అంతర్జాతీయ సరిహద్దులకు 1 కి.మీ. వరకు కొత్త ప్రాజెక్టులకు అనుమతి లేదు
- 50 కి.మీ. పరిధిని సున్నిత ప్రాంతంగా ప్రకటించిన కేంద్రం
- 50 కి.మీ.లోపు ప్రాజెక్టులకు హోంశాఖ అనుమతి తప్పనిసరి!

## ప్రభుత్వం పాలనను గాలికొదిలేసింది

- రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదు
- కూటమి ప్రభుత్వంపై షర్మిల ఫైర్
- ఏపీలో ఎల్‌నినో కారణంగా తీవ్ర వ్యవసాయ సంక్షోభం నెలకొందని షర్మిల ఆందోళన
- రాష్ట్రంలో 69 శాతం వర్షపాతం లోటు ఏర్పడిందని, 50 లక్షల ఎకరాలు ప్రభావితమయ్యాయని వెల్లడి
- రైతులకు నష్టపరిహారం, రుణాల రీషెడ్యూల్ సహా పలు డిమాండ్లు
- వెంటనే స్పందించకుంటే రైతులు, ఇతర వర్గాలతో కలిసి సర్కారు వెన్ను



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వ్యవసాయ సంక్షోభం నెలకొందంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఆమె విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు తాండవిస్తుంటే, ప్రభుత్వం రైతులను గాలికొదిలేసి రాజకీయాలు, పొగడ్త సభల్లో మునిగి తేలుతోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, కింజరాపు అచ్చెన్నాయుడితో పాటు ప్రధాని నరేంద్ర మోదీని ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియా వేదికగా ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ వివరాలు 2లో..



## మహిళా రిజర్వేషన్లకు షరతులెందుకు?

- రాహుల్, రిజిజు మధ్య మాటల యుద్ధం
- మహిళా రిజర్వేషన్ చట్టం అమలుపై కేంద్రాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీ
- డీలిమిటేషన్ ప్రక్రియతో రిజర్వేషన్లను ఎందుకు ముడిపెడుతున్నారని ప్రశ్న

# మళ్లీ పాత నియోజకవర్గాల కోసం డిమాండ్

**విజయవాడ :** వైసీపీ నేతలు తమ పాత నియోజకవర్గాలను కేటాయించాలని పార్టీ హైకమాండ్ పై వత్తిడి తెస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఖచ్చితంగా కూటమి పార్టీలకు గట్టి పోటీని ఇవ్వాలంటే తమకు పాత నియోజకవర్గాలకు పంపాలని కోరుతున్నారు. ఈ వాయిస్ ఇటీవల కాలంలో పార్టీ అధినేత జగన్ వద్ద ఎక్కువగా వినిపిస్తుంది. జగన్ జిల్లాల పర్యటనలకు వచ్చినప్పుడు కానీ, తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమయినప్పుడు కానీ ఇదే విషయాన్ని పదే పదే ప్రస్తావిస్తున్నారట. తమకు ఇష్టం లేని, పరిచయాలు లేని నియోజకవర్గాల్లోనే కొనసాగిస్తే లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీకి ఇబ్బందికరమైన పరిస్థితులుంటాయని హెచ్చరిస్తున్నారట. తర్వాత తమను నిందించి, ఓటమిని తమ ఖాతాల్లో వేయవద్దని కోరుతున్నట్లు తెలిసింది. 2024 ఎన్నికలకు వైసీపీ అనేక ప్రయోగాలు చేసింది. అందులో ఒకటి మంత్రులతో పాటు ఎమ్మెల్యేలను వారి సొంత నియోజకవర్గాల నుంచి తప్పించి కొత్త నియోజక వర్గాలకు అభ్యర్థులుగా పంపింది. కొత్త అభ్యర్థులయితే.. స్థానికంగా ఉండే అసంతృప్తి నుంచి బయటపడి గెలవచ్చని నాడు జగన్ తీసుకున్న నిర్ణయం ఫలించలేదు. ఒకరకంగా చెప్పాలంటే ఆ బదిలీ వ్యూహం వికటించిందనే చెప్పాలి. మంత్రులుగా ఉన్న విడదల రజని, తానేటి వనిత, మేకపాటి సుచరిత, ఆదిమూలం సురేష్, అనిల్ కుమార్ యాదవ్, వెల్లంపల్లి శ్రీనివాస్ తో పాటు అనేక మంది ఎమ్మెల్యేలను మార్చి జగన్ నాడు పెద్ద ప్రయోగమే చేశారు. కానీ ఇష్టం లేకుండానే అక్కడకు వెళ్లిన నేతలు దాదాపుగా అందరూ ఓటమి పాలయ్యారు. వైసీపీకి కేవలం పదకొండు స్థానాలకే పరిమితమై ప్రతిపక్ష కూడా హోదా దక్కకపోవడానికి ఈ మార్పిడి నిర్ణయమూ ఒక కారణమంటున్నారు... దీంతో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ లోజరగనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలలో గెలవాలంటే తమ పాత నియోజకవర్గాలకు పంపాలని వైసీపీ నేతలు నాయకత్వానికి మొర పెట్టుకుంటున్నారు. కానీ జగన్ మాత్రం ఇప్పటి వరకూ దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. స్థానిక సంస్థల ఎన్నికల సమయం ముంచుకొస్తుండటంతో జగన్ విజయవాడ వచ్చినప్పుడల్లా కలసి తమ బాధను చెప్పుకుంటున్నారు. అయితే నవ్వడం మినహా జగన్ నుంచి నిర్ణయం వెలువడక పోవడంతో కొంత ఇబ్బంది కరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కొత్త నియోజకవర్గాల్లో ఓటమి తర్వాత ఆ నేతలు క్యాడర్ కు దూరంగా ఉంటూ వస్తున్నారు. అలాగే తమకు బలం ఎక్కడ ఉంది? ఎక్కడ ప్రతిపక్షం బలంగా ఉందన్న విషయం తెలియదని, అందుకే తమకు ఓల్డ్ ఈజ్ గోల్డ్ అని చెబుతున్న నేతల మొర జగన్ పట్టించుకుంటారా? లేదా? అన్నది చూడాలి.



**గెలుపే ధ్యేయంగా వైసీపీ వ్యూహం**

వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా వైసీపీ వ్యూహం మార్చిందా అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో వైసీపీ నేతల వ్యాఖ్యలతో పాటే, నిరసనలు, ఆందోళనల్లో వినిపిస్తున్న ఆ పేరే.. దీనికి బలం చేకూరుస్తోంది. తాజాగా డీఎస్సీ అక్రమాలపై చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరాలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ చేసిన ట్వీట్‌లోనూ ఇదే పదం కనిపించడంతో.. రాజకీయ నిపుణులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. 2029 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యూహం మార్చిందా.. ఢిల్లీ ప్రభావం ఏపీలోని గల్లీపైనా పడిందా.. అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంపై ఢిల్లీ వేదికగా సాగిన జెన్ జీ ఉద్యమం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. చివరకు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి.. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామాచేయించింది కూడా. ఈ ఉద్యమంతో రాజకీయాల్లో జెన్ జీ పాత్ర ఏమిటనే దానిపై పొలిటికల్ పార్టీలకు ఓ క్లారిటీ వచ్చింది. దీంతో అన్ని పార్టీలు కూడాజెన్ జీలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. వారి సమస్యలపై ప్రధానంగా దృష్టి పెడుతున్నాయి. ఈ క్రమంలోనే ఏపీలోని యువతరాన్ని తమవైపు ఆకర్షించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోంది. యువత, విద్యార్థుల సమస్యలను లేవనెత్తుతోంది. నీట్ తరహాలోనే ఏపీలో డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ వైసీపీ ఆరోపిస్తోంది. జెన్ జీ ఉద్యమం ముందు వరకూ డీఎస్సీలో అక్రమాలపై వైసీపీ సాగించిన పోరాటం.. ప్రధాన్ రాజీనామా అనంతరం దేశవ్యాప్తంగా మారిన పరిస్థితుల కారణంగా కొత్త రూపు తీసుకుంది. వైసీపీ చేసే నిరసన కార్యక్రమాలు, ఆందోళనలలోనూ జెన్ జీ పేరును వైసీపీ నేతలు ఎక్కువగా ప్రచారంలోకి తీసుకువస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇటీవల పొగాకు రైతులను పరామర్శించేందుకు తూర్పుగోదావరి జిల్లా దేవరాపల్లిలో పర్యటించారు. జగన్ పర్యటనకు జెన్ జీల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని... యువతరం పెద్ద సంఖ్యలో జగన్ కార్యక్రమానికి హాజరయ్యారని వైసీపీ నేతలు సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇప్పుడు డీఎస్సీ అక్రమాలపై వైసీపీ చేపడుతున్న రిలే నిరాహార దీక్షల వద్ద జెన్ జీ ప్రస్తావన తేవడం మారిన వైసీపీ స్ట్రాటజీకి నిదర్శనమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# వచ్చే జనాలు ఓట్లుగా మారుతాయా

**కాకినాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా జనం పోటెత్తుతున్నారు. ప్రాంతాలకు అతీతంగా ఆయనకు జేజేలు కొడుతున్నారు. కానీ ఆ జేజేలు ఓట్ల రూపంలో మారతాయా? అన్నది పెద్ద డౌటు. ఎందుకంటే జగన్ పర్యటనలకు వచ్చిన జనం ఎన్నికల సమయంలో ఓట్లు వేస్తారన్న గ్యారంటీ లేదు. జన సమూహాన్ని చూసి ఇక తాము గెలిచినట్లేనని వైసీపీ సీనియర్ నేతలు మాత్రం మురిసి పోవడం లేదు. ఎందుకంటే జగన్ కు ఇప్పటి నుంచి కాదు. 2012లో వైసీపీ పార్టీ పెట్టిన నాటి నుంచి జగన్ ఎక్కడ పర్యటనలకు వెళ్లినా వేలాది మంది వస్తున్నారు. స్థానిక నేతలు వారిని తరలిస్తున్నారా? లేక స్వచ్ఛందంగా తరలివస్తున్నారా? అన్నది పక్కన పెడితే వారిని చూసి గెలిచేస్తామనుకుంటే అంతకు మించిన వెర్రితనం మరొకటి ఉండదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. మరో మెగా డీఎస్సీ.. ఎప్పుడంటే? బయటకు వస్తే చాలు... గత పధ్నాలుగేళ్ల నుంచి జగన్ బయటకు వస్తే చాలు.. అది ఏ పర్యటన అయినా.. ఏ ప్రాంతమయినా తండోపతండాలుగా తరలి వస్తున్నారు. కానీ జగన్ గెలిచింది కేవలం 2019 మాత్రమేననన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. జగన్ కు వచ్చే జనాలను చూసిన వారికి ఎవరికైనా ప్రతి ఎన్నికల్లో జగన్ గెలుస్తారని భావిస్తారు. కానీ 2014, 2024లోదారుణ ఓటమికి గల కారణాలను మాత్రం ఇప్పటికీ వైసీపీ అధినేత జగన్ తెలుసుకోలేకపోతున్నారని అంటున్నారు. అనేక అంశాలు ఎన్నికలలో ప్రభావితం చేయనున్నాయి. కేవలం జన బలం మాత్రమే కాదు. యాటిట్యూడ్, విధానాలు, అభ్యర్థి ఎంపిక వంటి అంశాలు కీలకంగా పనిచేస్తాయి. అంతే తప్ప జనం వచ్చినంత మాత్రాన గెలిచినట్లు కాదని, రానంత మాత్రాన ఓడినట్లు కాదని కొందరు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. జగన్ పర్యటనల్లో జనసందోహాన్ని చూసిన వారు ఎవరైనా ఇంత ఫాలోయింగ్ ఏంటి సామీ అని ఆశ్చర్యపడకమానరు. ఇటీవల కాలంలో ఆయన వరసగా పర్యటనలు చేస్తున్నారు. శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లో జగన్ పర్యటనలు వైసీపీ నేతల మాటల్లో సూపర్ సక్సెస్ అయ్యాయి. నిజమే.. సూపర్ సక్సెస్ అయింది నిజమే కాని దాని వల్ల అధికారం లభిస్తుందా? అన్నది పెద్ద సందేహం. ఎందుకంటే ఎన్నికల్లో ఎలక్షనీరింగ్ ముఖ్యం. ఇందులో టీడీపీని కొట్టేవారు లేరు. ఒక స్కెచ్ ప్రకారం, చంద్రబాబు వ్యూహాల ప్రకారం ఎన్నికల వేళ ఫలితం తారుమారయ్యేటట్లు చేయగలరు. అందుకే జనాన్ని చూసి గెలిచామని ఊహించుకుని ఊహల లోకంలో విహరించడం కంటే ...క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ కమిటీలను బలోపేతం చేసుకోవడం, అభ్యర్థుల ఎంపిక సక్రమంగా చేయడం, ప్రత్యర్థుల ఎత్తులు ముందుగానే పసిగట్టి వాటికి పై ఎత్తులు వేస్తేనే గెలవగలమని ఉత్తరాంధ్ర సీనియర్ నేత ఆఫ్ ది రికార్డుగా వ్యాఖ్యానించడాన్ని ఎవరూ కాదనలేరు. ఈ విషయాన్ని జగన్ తెలుసుకుంటే మంచిదని అంటున్నారు. కొన్నిచోట్ల వైసీపీ పోస్టర్లపై జెన్జీ వార్ అంటూ ముద్రిస్తుండటం గమనార్హం. తాజాగా వైఎస్ జగన్ చేసిన ట్వీట్‌తో వైసీపీ వ్యూహం మారిందనే క్లారిటీ వచ్చిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. డీఎస్సీ అక్రమాలపై విజయవాడలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఎమ్మెల్యే, అతని అనుచరులు దాడి చేసి ధ్వంసం చేశారని జగన్ ఆరోపించారు. పోలీసుల కళ్లముందే, వారి సమక్షంలోనే టెంట్లు లాగిపడేశారని.. మా మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుతో పాటు యువతను లక్ష్యంగా చేసుకుని రాళ్లు, కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేశారని జగన్ ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల నిరసన శిబిరాలపై దాడులు చేశారన్న జగన్.. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కును నిరుద్యోగ యువతకు లేకుండా చేశారని ఆరోపించారు. దీక్షా శిబిరాలను ధ్వంసం చేసి, నిరసనకారులను అరెస్టు చేసి, నిరుద్యోగ యువతలో రగులుతున్న ఆగ్రహాన్ని అణచివేయలేరని.. ఆంధ్రప్రదేశ్ గొంతును మూయలేరంటూ జగన్ ట్వీట్ చేశారు. ఈ నేపథ్యంలో జగన్ ట్వీట్ 2029 ఎన్నికలకు వైసీపీ స్ట్రాటజీని తెలియజేస్తోందని పొలిటికల్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వైసీపీ నిరసనలు, ఆందోళన కార్యక్రమాల వైపు యువతరాన్ని ఆకర్షించి, వారి భాగస్వామ్యులను చేసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడమే కాకుండా వచ్చే ఎన్నికల్లో విజయఢంకా మోగించాలనే ఆలోచనలో ఉన్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు



## తెరపైకి మంత్రివర్గ ప్రక్షాళన

**విజయవాడ:** రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి మంత్రివర్గ ప్రక్షాళన అంశం ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యాక ప్రభుత్వం కేబినెట్‌లో మార్పులు చేపట్టే అవకాశం ఉందనే ప్రచారం అధికార వర్గాలు, రాజకీయ విశ్లేషకుల మధ్య జోరుగా సాగుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల మంత్రులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో పనితీరుపై స్పష్టమైన సందేశం ఇచ్చినట్లు రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ వ్యాఖ్యలను భవిష్యత్‌లో జరిగే మంత్రివర్గ మార్పులకు సంకేతాలుగా పలువురు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం స్థానిక ఎన్నికలను అత్యంత కీలకంగా భావిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రతి మంత్రి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత సమర్థంగా తీసుకెళ్లాలని సీఎం సూచించినట్లు సమాచారం. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించడంతో పాటు ప్రతిపక్ష విమర్శలకు వెంటనే సమాధానం ఇవ్వాలని ఆయన సూచించినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం చేసిన పనులు ప్రజలకు చేరకపోతే ఆశించిన రాజకీయ ఫలితాలు రావని ఆయన స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కొన్ని శాఖల్లో నిర్ణయాల అమలు ఆశించిన స్థాయిలో లేకపోవడం, ఫైళ్ల పరిష్కారంలో జాప్యం కనిపించడం, ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం తగ్గడం వంటి అంశాలపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. శాఖలపై పూర్తి పట్టు సాధించి ఫలితాలు చూపించాల్సిన అవసరం ఉందని ఆయన మంత్రులకు సూచించినట్లు సమాచారం. ప్రతి అంశంలో ముఖ్యమంత్రి జోక్యం అవసరం లేకుండా ఆయా శాఖల మంత్రులే ముందుండి పనిచేయాలని స్పష్టమైన సందేశం ఇచ్చినట్లు తెలుస్తోంది. జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రుల బాధ్యతల విషయంలో కూడా సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు సమాచారం. జిల్లాల్లో పార్టీ నాయకుల మధ్య సమన్వయం పెంచడం, అంతర్గత విభేదాలను తగ్గించడం, స్థానిక స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం వంటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని ఆయన సూచించినట్లు చెబుతున్నారు. నాయకుల మధ్య సమన్వయం లేకపోవడంపై తన దృష్టికి ఫిర్యాదులు వచ్చినట్లు కూడా ఆయన ప్రస్తావించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. స్థానిక ఎన్నికల్లో కూటమి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసం ప్రతి మంత్రి క్షేత్రస్థాయిలో చురుకుగా వ్యవహరించాలని సీఎం ఆదేశించినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాల తర్వాత మంత్రుల పనితీరును సమగ్రంగా సమీక్షించి అవసరమైతే కేబినెట్‌లో మార్పులు చేపట్టే అవకాశాన్ని కూడా పరిశీలించవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇప్పటివరకు మంత్రివర్గ విస్తరణ లేదా ప్రక్షాళనపై ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.

## ప్రభుత్వం పాలనను గాలికొదిలేసింది

-మొదటిపేజీ తరువాయి

పరిస్థితులను షర్మిల గణాంకాలతో సహా వివరించారు. జూలై చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా సాధారణంతో పోలిస్తే 69 శాతం వర్షపాతం లోటు నమోదైందని తెలిపారు. జూన్ 1 నుంచి జూలై మధ్య వరకు 166.76 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా, కేవలం 86.51 మి.మీ. మాత్రమే నమోదైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే మూడు నెలల్లో సైతం 40 శాతం లోటు వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని, దీని ప్రభావం ప్రత్యక్షంగా 50 లక్షల ఎకరాలపై పడిందని అన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో కరవు ఛాయలు అలుముకున్నాయని, ఎటు చూసినా బీడు భూములే కనిపిస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని షర్మిల ఆరోపించారు. “పాలనను గాలికొదిలేసి, కులమత కొట్లాటల్లో, కేసుల్లో, మోదీ పొగడ్త సభల్లో మీరు, మీ ఎమ్మెల్యేలు, ఎంపీలు బిజీగా ఉన్నారు. అటు వైసీపీ, ఇటు కూటమి రెండూ ఒకటే. వీరికి రాష్ట్రం, ప్రజల బాగోగులు పట్టవు” అని ఆమె వ్యాఖ్యానించారు. ఆరేడు నెలలుగా ఎల్‌నినో ముప్పు పొంచి ఉందని ప్రపంచవ్యాప్తంగా హెచ్చరికలు వస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం కనీస కంటింజెన్సీ ప్రణాళికలు కూడా సిద్ధం చేయలేదని దుయ్యబట్టారు. జిల్లాల వారీగా సమీక్షలు, రైతులకు మార్గదర్శకాలు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేవలం క్వాంటం, డేటా సెంటర్లంటూ కబుర్లు చెబుతూ కాలం గడుపుతున్నారని, మిమ్మల్ని నమ్ముకున్న లక్షలాది రైతుల బతుకులు బుగ్గిపాలవుతున్నాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏపీ కాంగ్రెస్ తరఫున పలు డిమాండ్లను ఆమె ప్రభుత్వం ముందు ఉంచారు.

**కాంగ్రెస్ పార్టీ డిమాండ్లు:**

1. ఎండిపోయిన పంటలకు ఎకరాకు తగిన నష్టపరిహారం చెల్లించాలి.
2. తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ఉచితంగా లేదా సబ్సిడీపై అందించాలి.
3. రిజర్వాయర్ల నుంచి చివరి ఆయకట్టు భూములకు కూడా నీరందేలా చూడాలి.
4. వ్యవసాయ రుణాలను రీషెడ్యూల్ చేయాలి.
5. రైతులకు కొత్తగా వడ్డీ లేని రుణాలు అందించాలి.
6. ఎల్‌నినో నష్టాలను అంచనా వేసి ప్రతి రైతుకు ఉచితంగా పంటల బీమా వర్తింపజేయాలి.
7. పశుగ్రాసం కొరత తీర్చేందుకు పాడి రైతులకు ప్రత్యేక సబ్సిడీలు ఇవ్వాలి.

తక్షణమే మేల్కొని మంత్రులను, ప్రభుత్వ యంత్రాంగాన్ని రంగంలోకి దింపి రైతులను ఆదుకోవాలని షర్మిల సూచించారు. “ఇప్పటికైనా కళ్ళు తెరవకపోతే రైతులు, ఇతర వర్గాల ప్రజలతో కలిసి మీ సర్కారు వెన్ను విరిచి మరీ నిలదీస్తారని మరవకండి” అని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి

-మొదటిపేజీ తరువాయి

అని స్పష్టం చేశారు. ఇటీవల డీఎస్సీ పరీక్షల నిర్వహణలో గొడ్డలి పార్టీ దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నించిందని, అయితే దానికి ప్రభుత్వం గట్టిగా కౌంటర్లు ఇవ్వగలిగిందని గుర్తుచేశారు. “పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగలేదని మేము వాస్తవాలు చెప్పడం వల్లే.. గొడ్డలి పార్టీ మినహా కొన్ని ఇతర పార్టీలకు చెందిన నేతలు కూడా తప్పులు జరగలేదని బహిరంగంగా చెబుతున్నారు. ఇప్పుడు అదే డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన టీచర్లే గొడ్డలి పార్టీ తీరును తప్పుపడుతూ ఆందోళనలు చేపట్టారు” అని చంద్రబాబు వివరించారు. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి వాస్తవాలు ప్రజల ముందు ఉంచితే, కుట్రలను వారే ఛేదిస్తారని అన్నారు. దీనికి కర్నూల్‌లో టీచర్లు గొడ్డలి పార్టీకి వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనే నిదర్శనమని తెలిపారు. మంచి పనులు చేస్తే ప్రజలు సహకరించి భాగస్వాములు అవుతారనడానికి భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవమే ఉదాహరణ అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇటీవలే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చానని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వ్యవస్థలను గాడిలో పెడుతూ సంక్షేమం-అభివృద్ధిని సమంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. పార్టీ క్రమశిక్షణపై మాట్లాడుతూ, సాధారణ కార్యకర్త నుంచి అగ్ర నాయకుడి వరకు అందరికీ పార్టీనే సుప్రీం అని చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యకర్తలను పట్టించుకోని వారిని, పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వెళ్లే వారి విషయంలో ‘జీరో టాలరెన్స్’ పాటిస్తామని హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తాను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నానని అన్నారు. గొడ్డలి పార్టీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా, ప్రతి బూత్‌లోనూ గత ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రభుత్వ అధికారి, ప్రజాప్రతినిధి, నాయకుడి ప్రవర్తన ఓట్లపై ప్రభావం చూపుతుందని, యూనిట్, క్లస్టర్ ఇంఛార్జ్‌లకు, మండల అధ్యక్షులకు తగిన గౌరవం దక్కేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## వైసీపీవి దిగజారుడు రాజకీయాలు

-మొదటిపేజీ తరువాయి

జగన్ అండ్ కో రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని, వారి కుట్రలకు ప్రభుత్వం తలొగ్గేది లేదని స్పష్టం చేశారు. పదేళ్ల పాటు అభ్యర్థులు కష్టపడి కోచింగ్ తీసుకుని ఉద్యోగాలు సాధిస్తే, వైసీపీ మాత్రం స్వార్థ ప్రయోజనాల కోసం నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకుంటోందని నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రతి ఏటా డీఎస్సీ వేస్తానని హామీ ఇచ్చిన జగన్ మాట తప్పడమే కాకుండా... తన ఐదేళ్ల పాలనలో ఎందుకు ఉద్యోగాలు భర్తీ చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న జగన్ వెంటనే వైసీపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని అన్నారు. చరిత్రలో 2 లక్షలకు పైగా టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని పేర్కొన్నారు.

## ఓటుకు ఈవీఎంలా..
## బ్యాలట్ బాక్సులా?

-మొదటిపేజీ తరువాయి



ఉండాలంటూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా అలర్ట్ చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి వరకు చేసిన ఏర్పాట్లపై ముఖ్య అధికారులతో సమావేశం నిర్వహించారు. మున్సిపల్, పంచాయతీ ఎన్నికలకు పెండింగ్‌లో ఉన్న అంశాలు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై పురపాలక, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శులు, కమిషనర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోనే ఈ ఎన్నికలకు బ్యాలట్ బాక్సులు వినియోగించాలా, ఈవీఎంలు వాడాలా అనే అంశంపై కూడా చర్చించారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ చెప్పారు. కొన్ని చోట్ల కోర్టు కేసులు ఉన్నందున వాటిని పరిష్కరించే దిశగా కూడా చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చీఫ్ సెక్రటరీ వివరించారు. పెండింగ్‌లో 23 కోర్టు కేసులు ఉంటే వాటిల్లో నాలుగు పరిష్కారమయ్యాయి అని తెలిపారు. ఇక పంచాయతీల విషయానికి వస్తే రాష్ట్రంలో మొత్తం 13,359 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో 2021లో 354 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించలేదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే ఒక ప్రజంటేషన్ కూడా ఇచ్చారు. పురపాలకశాఖతో సమన్వయం చేసుకుని పెండింగ్ కేసులు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఓటర్ల తుది జాబితా ప్రచురణ, పోలీస్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపైనా సిబ్బందిని సన్నద్ధం చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ ఎన్నికలకు బ్యాలట్ బాక్సులు ఉపయోగించాలా? ఈవీఎంలు వాడాలా? అనే అంశంపై కూడా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అధికారులతో చర్చించారు. జిల్లాల వారీగా ఎన్ని బ్యాలట్ బాక్సులు ఉన్నాయి, ఎన్ని ఈవీఎంలు ఉన్నాయి అనే వివరాలను అధికారులు నివేదించారు. 2021లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రూ. 3.5 కోట్ల వరకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయించగా.. ఈ ఏడాది ఎంత బడ్జెట్ అవుతుందో కూడా చర్చించారు

PEN SATTA
Telugu Daily
పెన్ సత్తా
ఆదివారం 9 ఆగష్టు 2026

# ధర్మవరంలో ఆటో డ్రైవర్లకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్యూ ఆర్ కోడ్ స్టిక్కర్ల పంపిణ






మంత్రి సత్య కుమార్ యాదవ్,ఎస్పీ సతీష్ కుమార్

**ధర్మవరం,ఆగస్టు 08 (పెన్ సత్తా)** ధర్మవరంలోని ఆటో డ్రైవర్లకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్యూఆర్ కోడ్ స్టిక్కర్ల పంపిణీ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో పాటు ఎస్పీ సతీష్ కుమార్ పంపిణీ చేశారు. సందర్భంగా మంత్రి, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,

ప్రయాణికుల భద్రతను మరింత పెంపొందించడంతో పాటు ఆటో డ్రైవర్లపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచే లక్ష్యంతో క్యూ ఆర్ కోడ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు వారు తెలిపారు. ధర్మవరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించారు.

,కొంతమంది ప్రయాణికుల్లో ఆటోల్లో ప్రయాణించడంపై, ముఖ్యంగా రాత్రి వేళల్లో మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో ఆందోళన ఉందన్నారు.దీనివల్ల నిజాయితీగా సేవలందిస్తున్న ఆటో డ్రైవర్ల ఆదాయంపై కూడా ప్రభావం పడుతోందని తెలిపారు.

అన్ని ఆటో డ్రైవర్లను అనుమానించాల్సిన అవసరం లేదని, అయితే ప్రయాణికుల్లో భద్రతపై మరింత విశ్వాసాన్ని కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఇతర ప్రాంతాల్లో చదువుకుంటున్న పిల్లలు రాత్రి వేళల్లో రైల్వే స్టేషన్ లేదా బస్టాండ్‌కు చేరుకున్నప్పుడు,వారి భద్రతపై ఆందోళనతో తల్లిదండ్రులే స్వయంగా వెళ్లి ఇంటికి తీసుకురావాల్సిన పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. ఇలాంటి ఆందోళనలను తగ్గించేందుకు క్యూ ఆర్ కోడ్ విధానం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

క్యూ ఆర్ కోడ్‌తో ఆటో డ్రైవర్ వివరాల ధృవీకరణ

ఆటోపై ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఆటో యజమాని, డ్రైవర్‌కు సంబంధించిన ధృవీకరించబడిన వివరాలను ప్రయాణికులు తెలుసుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు.

ఆటోలో ప్రయాణించే సమయంలో ప్రయాణికులు తమ కుటుంబ సభ్యులతో ఆటో వివరాలతో పాటు తమ లొకేషన్‌ను షేర్ చేసుకోవచ్చన్నారు. తద్వారా తాము ఎవరితో ప్రయాణిస్తున్నారనే విషయం కుటుంబ సభ్యులకు కూడా తెలియజేసే అవకాశం ఉంటుందని చెప్పారు.

రాత్రి వేళల్లో మహిళలు, చిన్నారులతో పాటు పురుషులు, వృద్ధులు కూడా ఎలాంటి భయాందోళన లేకుండా ఆటోల్లో ప్రయాణించేలా భద్రతతో కూడిన వాతావరణాన్ని కల్పించడమే ఈ విధానం ప్రధాన ఉద్దేశమని ఎస్పీ స్పష్టం చేశారు.

ప్రయాణికుల్లో విశ్వాసాన్ని పెంపొందించడం ద్వారా ఆటో డ్రైవర్లకు మరింత ప్రయాణాలు, తద్వారా మెరుగైన ఆదాయం లభించేలా ఈ విధానం దోహదపడుతుందని తెలిపారు.

జిల్లాలోని ప్రతి ఆటో డ్రైవర్‌కు క్యూ ఆర్ కోడ్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో పాటు,ప్రజలకు ఈ విధానంపై విస్తృతంగా అవగాహన కల్పించామన్నారుఆటో డ్రైవర్ల సంక్షేమం, భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ధర్మవరంలోని ఆటో డ్రైవర్లందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

మహిళలు,చిన్నారుల భద్రతను ప్రధాన లక్ష్యంగా చేసుకుని పోలీస్ శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో, డి.ఎస్.పి జగన్నాథ్ రావు,ఆర్డిఓ రాంభూపాల్ రెడ్డి, సిఐలు,రెడ్డప్ప ,జయ నాయక్ ,లక్ష్మీ కాంత్ రెడ్డి,ఎస్సైలు ఆటో డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# భార్యాభర్తల గొడవలపై తగిన రాజి చేసి, వారిని కలపడమే పోలీస్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ లక్ష్యం

జిల్లా ఎస్పీ సతీష్ కుమార్




**ధర్మవరం,ఆగస్టు 08 (పెన్ సత్తా )**భార్యాభర్తల చిన్నచిన్న గొడవలపై తగిన రాజీ చేసి, వారిని తిరిగి కలపడమే పోలీస్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ లక్ష్యము అని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో గల పోలీస్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ కార్యాలయంలో వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా పోలీస్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సభ్యులు డిటైర్డ్ హెడ్మాస్టర్ చలపతి, లాయర్ బాలసుందరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాభవాని, పాత్రికేయులు రాఘవ మాట్లాడుతూ,జనవరి 2026 లో ఈ కౌన్సిలింగ్ ప్రారంభమై ఆగస్టు నెల ఏడవ తేదీ వరకు 50 మంది భార్యాభర్తల జంటలకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని,ఇందులో 39 మంది భార్యాభర్తలను తిరిగి కలిపి నూతన జీవితాన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు. వారంలో శనివారం కాకుండా,ప్రతిరోజు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ,

శ్రీ సత్య సాయి జిల్లాలోనే ధర్మవరం పోలీస్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ముందంజలో ఉండడం నిజంగా అభినందించదగ్గ విషయమని, సేవాభావంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విజయం సాధించడం పట్ల వారు ప్రత్యేకంగా సభ్యులను అభినందించారు.ఈ పోలీస్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ కు ఇంకను ఏదైనా అవసరాలు,ప్రత్యేక వసతులు,సలహా సూచనలు తప్పక మా పోలీస్ శాఖ నుండి ఇవ్వడం జరుగుతుందని వారు స్పష్టం చేశారు. అనంతరం ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ కు వచ్చిన చెన్నై కొత్తపల్లి మండలానికి చెందిన భార్య,భర్తలతో కాసేపు వారు చర్చించారు.శ్రీ సత్య సాయి జిల్లాలోని 10 పోలీస్ స్టేషన్లో నుండి ఈ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు నడుపుతున్నామని తెలిపారు.మొత్తం మీద జిల్లా వ్యాప్తంగా భార్యాభర్తల చిన్నచిన్న తగాదాల విషయంలో చక్కగా కౌన్సిలింగ్ ఇస్తూ వారి నూతన జీవితానికి మరోసారి అవకాశం ఇవ్వడం అనేది అభినందించదగ్గ విషయమని తెలిపారు.అనంతరం సభ్యులకు ప్రత్యేకంగా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి..బీవీ జగన్నాథరాజు,వన్ టౌన్ సిఐ రెడ్డప్ప, కౌన్సిలింగ్ సభ్యులు చలపతి,బాల సుందరి,గంగాభవాని, రాఘవ పాల్గొన్నారు.

# డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి





- విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్
- నక్కపల్లి లో వైయస్సార్సీపి రిలే నిరాహార దీక్షలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న నిరుద్యోగ యువత

**నక్కపల్లి, పెన్ సత్తా, ఆగష్టు 08:** కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని వైయస్సార్సీపి పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలు, అవకతవకలను నిరసిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిరసనలు చేపట్టారు. స్థానిక సుబ్బిరామిరెడ్డి కళ్యాణమండపం వద్ద వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందరావు ఆధ్వర్యంలో శనివారం నిరుద్యోగ యువత, విద్యార్థులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. వీరికి మద్దతుగా మండల నలుమూలల నుండి వచ్చిన వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు సంఘీభావం తెలుపుతూ రిలే నిరాహార దీక్షా శిబిరంలో కూర్చుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వైసీపీ ముఖ్య నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు, నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోందన్నారు. ముఖ్యంగా డీఎస్సీ నియామకాల్లో ఎంతో కష్టపడి చదివిన మెరిట్ విద్యార్థులకు కాకుండా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, స్పోర్ట్స్ కోటాలో దొంగ సర్టిఫికెట్స్ సృష్టించి డీఎస్సీలో ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది రైతు కుటుంబాల నుండి కష్టపడి చదివించిన తమ పిల్లల భవిష్యత్తును కూటమి ప్రభుత్వము నాశనం చేసిందని ధ్వజమెత్తారు. డీఎస్సీ నియామకాల్లో ఉద్యోగాలను అమ్ముకొని కోట్లాది రూపాయల అక్రమాలకు టిడిపి నాయకులు పాల్పడ్డారని ఆరోపించారు. అర్హత కలిగిన విద్యార్థులు వికలాంగులు, క్రీడల్లో పథకాలు సాధించిన విద్యార్థులను ఈ ప్రభుత్వం దగా చేసిందన్నారు. ఇది మెగా డీఎస్సీ కాదని దగా డిఎస్సి అని అన్నారు.ఎన్నికల్లో నిరుద్యోగ యువతకు పెద్దపీట వేస్తామని ఉద్యోగం వచ్చేవరకు నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చి కూటమి ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసిందన్నారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. తక్షణమే డీఎస్సీ లో జరిగిన అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ఉధృతం చేసి విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వందలాది మంది నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆందోళన చెందవద్దు -డాక్టర్ చంద్రశేఖర్






**ఎలమంచిలి పెన్ సత్తా, ఆగష్టు 08:** .అనకాపల్లి జిల్లా ఎలమంచిలి డిగ్రీ కళాశాలల్లో చేరాలనుకునే విద్యార్థులకు ఒక ముఖ్యమైన సమాచారం. ఆన్‌లైన్ అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా వివిధ సాంకేతిక కారణాలు లేదా ధృవపత్రాల లోపాల వల్ల దరఖాస్తులు తిరస్కరణకు (రిజెక్ట్) గురైన విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కో-ఆర్డినేటర్ అధికారి (ఐజూ) డాక్టర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. బాధిత విద్యార్థులు తమ దరఖాస్తుల్లోని తప్పులను సరిచేసుకునేందుకు జిల్లా హెల్ప్ లైన్ కేంద్రమైన ఎలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికీ ఈ అవకాశం వర్తిస్తుంది. ఆన్‌లైన్ రిజెక్షన్ ఎదుర్కొన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను (అసలు ధృవపత్రాలను) తీసుకుని ఈ నెల 20వ తేదీ లోపు ఎలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని హెల్ప్ లైన్ కేంద్రాన్ని స్వయంగా సందర్శించాల్సి ఉంటుంది. అక్కడ అందుబాటులో ఉండే సాంకేతిక సిబ్బంది విద్యార్థుల పత్రాలను పరిశీలించి, దరఖాస్తుల్లో ఉన్న లోపాలను ఆన్‌లైన్ వేదికగా సరిచేస్తారు.ఈ సవరణల ప్రక్రియ పూర్తి చేయడానికి ఆగస్టు 21వ తేదీని ఆఖరి గడువుగా నిర్ణయించినట్లు డిసిఓ స్పష్టం చేశారు. చివరి నిమిషంలో వచ్చే ఇబ్బందులను నివారించడానికి విద్యార్థులు ముందే స్పందించి 20వ తేదీ లోపు కళాశాలకు చేరుకోవాలని సూచించారు. ఈ అరుదైన అవకాశాన్ని జిల్లాలోని డిగ్రీ విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకుని, తమ విద్యా సంవత్సరాన్ని నష్టపోకుండా జాగ్రత్తపడాలని డాక్టర్ చంద్రశేఖర్ కోరారు.

## ఐడీఏ ఖేలోత్సవ్--2026లో పాల్గొన్న దంత వైద్యులు



**రాజమహేంద్రవరం పెన్ సత్తా, ఆగష్టు 08:** రూరల్ నియోజకవర్గం కవలగొయ్య గ్రామంలో ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ ప్రాంగణంలో శనివారం ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (ఐడీఏ) నగర శాఖ ఆధ్వర్యంలో, ఐడీఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ, మహిళా డెంటల్ కౌన్సిల్ సహకారంతో ఐడీఏ ఖేలోత్సవ్--2026 క్రీడా వేడుకలు నిర్వహించారు.

ఫ్యూచర్ కిడ్స్ గ్లోబల్ స్కూల్, బొప్పన ప్లేయింగ్ అరేనా, క్వాడ్ జోన్ షటి ల్ బాల్ కోర్ట్స్‌లో జరిగిన ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 12 ఐడీఏ శాఖలకు చెందిన సుమారు 280 మంది దంత వైద్యులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, త్రోబాల్, టెన్నికాయిట్, పికిల్‌బాల్, చెస్, క్యారమ్స్ తదితర క్రీడా పోటీల్లో దంత వైద్యులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడల ద్వారా వైద్యుల్లో స్నేహభావం, ఐక్యత, పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు.

కార్యక్రమానికి టీడీపీ, ఆరోగ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గోరంట్ల రవిరామ్ కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసి ఖేలోత్సవ్--2026ను ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

ఈ సందర్భంగా డా. రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ, నిత్యం వైద్య సేవల్లో బిజీగా ఉండే దంత వైద్యులు శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఐడీఏ రాష్ట్ర అధ్యక్షులు డా. యు. వెంకట రాజు చౌదరి, రాష్ట్ర కార్యదర్శి డా. అజయ్ బెనర్జీ, ఉమెన్ డెంటల్ కౌన్సిల్ కో--చైర్‌పర్సన్ డా. యు. శిరీష, ఐడీఏ నగర అధ్యక్షులు డా. జి. చరణ్ తేజ, కార్యదర్శి డా. ఎం. పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ సౌత్ జోన్--1 బాలికల ఫుట్‌బాల్ విజేతలకు ఎంపీ శుభాకాంక్షలు



**రాజమహేంద్రవరం పెన్ సత్తా, ఆగష్టు 08:** దివాన్ చెరువు శ్రీ ప్రకాశ్ విద్యా నికేతన్ స్కూల్ లో నిర్వహించిన సి బి ఎస్ ఈ సౌత్ జోన్--1 బాలికల ఫుట్‌బాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఎంపీ పురందరేశ్వరి పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ లో తమిళ నాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి 1,000 మందికి పైగా బాలికలు అండర్--14, అండర్--17, అండర్--19 విభాగాల్లో పోటీల్లో పాల్గొన్నారు.

క్రీడలు బాలికల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, పట్టుదల పెంపొందించ డంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి. ఇలాంటి వేదికలు యువ క్రీడాకారిణుల్లో ప్రతిభను వెలికితీసి, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహిస్తాయన్నారు.

మూడు విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారిణులందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

# గొర్రెలు, గేదెలు మేపే వారికి గొడుగుల పంపిణీసేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పెదపాటి భీమరాజు

చీతూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం నరసాపురం గ్రామంలో ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవాలనే ఉద్దేశంతో నరసాపురం సర్పంచ్ అభ్యర్థి పెదపాటి భీమరాజు సేవా కార్యక్రమానికి శ్రీకరం చుట్టారు. కాలం వర్షాకాలం అయినా ఎండాకాలం మరిపించే విధంగా కాస్తున్న ఎండలకు నిత్యం ఎండ, వానలను లెక్కచేయకుండా గొర్రెలు, గేదెలు మేపుతూ జీవనంసాగించేపశువుల రైతుల ఇబ్బందులను గుర్తించి వారికి గొడుగులను పెదపాటి భీమరాజు 24 మందికి పంపిణీ చేశారు.అలాగే రానున్న రోజుల్లో కూడా ఎండ తీవ్రత ఎక్కువగాఉన్నసమయంలోనూ, అకస్మాత్తుగా వర్షాలు కురిసే సమయంలోనూ వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటారు.వర్షాకాలంలో తడుస్తూపశువులను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది.ఈ సమస్యను గుర్తించిన పెదపాటి భీమరాజు గొర్రెలు, గేదెలు మేపే వారికి ఉపయోగపడేలా గొడుగులను అందజేశారు. గొడుగు విలువ చిన్నదిగా కనిపించినప్పటికీ, ఎండలోనూ వర్షంలోనూ తమకు ఎంతో ఉపయోగపడుతుందని లబ్ధిదారులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందించారు.ఈ సందర్భంగా పెదపాటి భీమరాజు మాట్లాడుతూ, గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి తన వంతు సహాయం





అందించడమే తన లక్ష్యమని అన్నారు. గ్రామంలో కష్టపడి జీవించే ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని తెలిపారు. ముఖ్యంగా పశువుల కాపర్లకు ఎండ, వానలను లెక్కచేయకుండా తమ జీవనోపాధి కోసం శ్రమిస్తున్నారని, వారి కష్టాలను తన దృష్టికి వచ్చిన మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సేవ అంటే కేవలం ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్లడం కాదని, అవసరమైన ప్రతి సందర్భంలో ప్రజలకు అండగా నిలవడమే నిజమైన సేవ అని ఆయన అన్నారు. గ్రామంలో పేద, మధ్యతరగతికుటుంబాలతో పాటు పశుపోషకులు, కూలీలు,రైతులుఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఒకవైపు పశువులను కాపాడుకోవడంతో పాటు మరోవైపు తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాల్సిన పరిస్థితి ఉందని అందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టానన్నారు. రానున్న రోజుల్లో కూడా మరి కొంతమందికి దబ్బ దబాలుగా గొడుగులు పంపిణీ చేయనున్నానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పీతా శ్రీను, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**తాడేపల్లిగూడెం, ఆగస్టు 8**
సమాజంలోని సమస్యలను గుర్తించడంతోపాటు సవాళ్లను స్వీకరించి వాటికి పరిష్కారం చూపగలిగితే భారత భవిష్యత్తును శాసించగలవారు మీరే అవుతారని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధు మూర్తి అన్నారు.శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సర గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. అటానమస్ హోదా తర్వాత ఇది 5వ గ్రాడ్యుయేషన్ డే.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధుమూర్తి విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందజేశారు. ప్రొఫెసర్ మధుమూర్తి మాట్లాడుతూ సమాజ సమస్యలను గుర్తించి పరిష్కరించగలిగితే భారత భవిష్యత్తును శాసించేది ఇంజనీర్లే అన్నారు. ఏఐ, డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతికతపై దృష్టి పెట్టి, వినూత్న ఆలోచనలతో సంస్థలు స్థాపించి మరో నలుగురికి ఉపాధి కల్పించాలని సూచించారు.అతిథిగా పాల్గొన్న ఏఎస్ఎం టెక్నాలజీస్ సీఈఓ రవీంద్ర శ్రీకాంతన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అఖిల్ రవీంద్ర మాట్లాడుతూ డిగ్రీ అవకాశాలు మాత్రమే



ఇస్తుందని, నిత్యం నేర్చుకోవడం, సమిష్టి కృషి, విలువలు ఉంటే ఎక్కడైనా విజయం సాధించగలరని తెలిపారు.

ఉత్తమ విద్యార్థి రాపర్ల ప్రసన్న కుమార్‌కు బంగారు పతకం, ప్రశంస పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రోల్ ఆఫ్ హానర్ లుగా సివిల్ - నేతల తేజస్వి, ఈఈఈ - నూలి వాసవి నాగ శ్రీ వర్షిణి, మెకానికల్ - చిక్కల విజయ్ కుమార్, ఈసీఈ - రత్నాల పాప, ఈసీటీ - మానేపల్లి అక్షయ, సీఎస్ఈ - తరగల్ల అఖిల స్వాతి, సీఎస్టీ - యు. సుప్రియ, ఏఐఎంఎల్ - బండి పూర్ణ శ్రీ శైలజ, సీఏఈ - ఒదూరి శ్రీనివాస్, ఎంబీఏ - అచ్యుత చంద్రిక డిగ్రీ పట్టాలను పొందారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గ్రంధి సత్యనారాయణ, కార్యదర్శి చలంచర్ల సుబ్బారావు, ప్రిన్సిపాల్ డా. రాంబాబు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోరుకొండలో డిఎస్సీ అక్రమాలపై చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం

**కోరుకొండ ఆగస్టు 8**
రాష్ట్రంలో డీఎస్సీ పోస్టు లను సంతలో బర్రెలను అమ్మినట్లుగా అమ్మేసారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాజానగరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆరోపించారు.డీఎస్సీ అక్రమాలపై కోరుకొండ మండల ప్రధాన కేంద్రం బస్టాండ్ జంక్షన్ వద్ద శనివారం నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు రాజా సంఘీ భావం తెలిపారు. డీఎస్సీ నిర్వహణలో ఆధారాలతో సహా తప్పు లు దొరికినప్పటికీ మంత్రి లోకేష్ రాజీనామా చేయ కపోవడం సిగ్గుచేటు అన్నారు. ఒక్క టీచర్ పోస్ట్ ను రూ.10 లక్షలు రూ.20 లక్షలకు బేరాలు సాగించిన ఆడియో వీడి యో టేపులు సైతం బయటకు వచ్చాయ న్నారు.సిబిఐ విచారణకు భయపడే ప్రజాస్వా మ్యబద్ధంగా శాంతియు తంగా రిలేనిరాహార దీక్షలు చేస్తున్న శిబిరాల పై దాడులకు ఈ ప్రభు త్వం తెగబడుతుందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని, దాన్ని కూటమి పార్టీ అధికారంలోకి రాగానే రద్దు చేశారన్నారు. మెగా డీఎస్సీ పేరుతో 3.5 లక్షల మంది నిరుద్యోగులను ఈ ప్రభుత్వం మెగా దగా చేసింద న్నారు. ఈ డీఎస్సీ నిర్వ హణలో ఎవరెవరు నిందితులుగా ఉన్నారని స్పష్టంగా తెలుస్తున్నప్ప టికీ అధికారాన్ని అడ్డంపెట్టి ప్పించుకుంటున్నారన్నారు.డీఎస్సీ అక్రమాలకు మంత్రి లోకేష్ బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ వర్గానికి కష్టం వచ్చినా వారి పక్షాన వెన్నుదన్నుగా నిలబడుతుందన్నారు. యువజన విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే డీఎస్సీ అక్రమాలపై నిరసన ర్యాలీలు, ఆందోళనలు చేపట్టమన్నారు.ఫీజు రియం బర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని నిరుద్యోగ భృతి చెల్లిం చాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన మల్లాది విష్ణు పై కోడిగుడ్లు వేయించడం, మూత్రం నింపిన సీసాలను మహిళలపైకి విసరడం వంటి చర్యలకు పాల్పడడం మానుకోవాలన్నారు. నిరుద్యోగులు అంటే ఈ ప్రభుత్వానికి చులకన భావం ఉందన్నారు.



రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేస్తే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందన్నారు. వాటిని కాలరాస్తున్న చంద్రబాబు సర్కార్ ఢిల్లీ ఘటనను గుర్తుపెట్టుకుని ప్రవర్తించాలని సూచిం చారు. లేనిపక్షంలో నిరుద్యోగులు, విద్యార్థులు తరఫున లోకేష్ రాజీనామా చేసేంతవరకు ఉద్యమిస్తామని రాజా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ పరిసర గ్రామాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాడ్స్ లవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

**రాజోలు, ఆగస్టు 8**
గాడ్స్ లవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోంపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్,మరియు ఉంద్రు సారా, సిద్ధార్థ సాహెల్, మరియు పృధ్వి, సుమంత్ సమకూర్చిన ఆర్థిక సహాయంతో ఇరుసుమండ సేవియర్ చర్చ్ సంఘ సభ్యులు సాతానాల బుద్ధుడు,లక్ష్మీకాంతశీ కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు గాడ్స్ లవ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఇరుసుమండ గ్రామ పెద్దలు పాస్టర్.గుర్రం రాజు,గెడ్డం రాజు, చొప్పల సుమంత్ , బత్తుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు



## ఆదివాసీ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు..



**జీలుగుమిల్లి** ఐటీడీఏ కేఆర్ పురంలో ఆదివారం జరగనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు శనివారం పరిశీలించారు.
కార్యక్రమం జరిగే ప్రదేశాన్ని సందర్శించి వేదిక, భోజనాల ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రతి ఒక్కరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. వేడుకలు విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బాలరాజు సూచించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాముల నాయక్,ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు..

## గూడూరు లో "రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి సంక్షేమం" కార్యక్రమం



**గూడూరు ఆగస్టు 8** గూడూరు గ్రామంలో కాగిత వెంకటరావు గారి కాలనీ మరియు 34వ బూత్ లో "రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి డ సంక్షేమం" కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన కూటమి నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్ని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరిగిందని, సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అన్నం హరిరామకృష్ణ, పోతన రామోజీ, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ ఏ బేగ్, మండల టిడిపి కార్యదర్శి యారా ప్రసాద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అట్లూరి శ్రీను, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ బేతాళ స్వామి, జనసేన పార్టీ గూడూరు గ్రామ అధ్యక్షులు బాసం శెట్టి విజయ్, పోతన రంగ, శిలం పవన్ కళ్యాణ్, సాతా కుమారస్వామి, కొలుసు నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు,

## పెడన బల్లిపర్రు గ్రామంలో రైతన్న మీకోసం





**పెడన ఆగస్టు 8** ఈ రోజు బల్లిపర్రు గ్రామంలో రైతన్న మీకోసం లో భాగం గా పంటలను పరిశీలించడం జరిగినది.రైతులు తప్పనిసరిగా పంట బీమా పథకం నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.పంట రుణం తీసుకోని రైతులు మీ సేవా కేంద్రంలో మరియు రుణం తీసుకున్న రైతులు సంబంధిత బ్యాంకు /పాక్స్ నందు ప్రీమియం చెల్లించి పి ఎం ఎఫ్ బి వై ఇన్సూరెన్స్ పథకం నమోదు చేసుకోవాల్సిందిగా తెలియపరిచాము.మండల వ్యవసాయ అధికారి పెడన , సజ్జా. జెన్నీ

## పిల్లల్లో మానసిక ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించాలి

సైకియాట్రిస్ట్ డా కె పృథ్వీరాజ్



**తాడేపల్లిగూడెం ఆగస్టు 8** పిల్లల్లో మానసిక ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించాలని కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్ డా కె పృథ్వీరాజ్ అన్నారు.తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లి డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులం,పీఎంశ్రీ, ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ పాఠశాలలో పశ్చిమగోదావరి జిల్లా మానసిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో, పాఠశాల ప్రిన్సిపాల్ భీమడోలు రాజారావు అధ్యక్షతన ఉపాధ్యాయులకు,విద్యార్థుల మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్ డా కే పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లోని మానసిక ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించాలన్నారు.పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడిని అధిగమించే పద్ధతులు, ఆరోగ్యకరమైన జీవనశైలి, మంచి నిద్ర అలవాట్లు,మానసిక ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించేలా బాధ్యత తీసుకోవాలన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో ఆకస్మిక మార్పులు,చదువులో వెనుకబడటం,ఏకాగ్రత లోపం, ఆందోళన,నిరాశ,అధిక కోపం, సమాజానికి దూరంగా ఉండటం వంటి లక్షణాలను గుర్తించి వారి తల్లిదండ్రులకు తెలియజేసి మానసిక ఆరోగ్య నిపుణులను సంప్రదించాలని సూచించారు. సైకాలజిస్ట్ కే శ్రీనివాస్ మానసిక ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజారావు విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో బాధపడతాయన్నారు. కార్యక్రమ నిర్వాహకులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎస్ ఆనంద్, సూపర్వైజర్ ఝాన్సీ,నవరత్నం మరియు ఆశ వర్కర్ పాల్గొన్నారు.

# గంజాయి విక్రయాల సమాచారం ఇస్తే రూ.10 వేలు నగదు బహుమతి

ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**పెంటపాడు ఆగస్టు ఎనిమిది**
డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రజలు సహకరించి గంజాయి విక్రయదారులు,వినియోగదారుల సమాచారం పోలీసు వారికి అందిస్తే రూ 10 వేల నగదు బహుమతి అందించబడుతుందని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ప్రభుత్వ విప్,తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలం అల్లంపురంలోని టీబీఆర్ సైనిక్ స్కూల్ లో శనివారం వికసిత్ భారత్ కార్యక్రమంలో, ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన నిషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యసన విముక్తి ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.దేశ భవిష్యత్తుకు యువత ఆధారం అన్నారు.సానుకూల జీవన విలువలు



అందించడం అందరి సమిష్టి బాధ్యత అని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలి,నైతిక విలువలతో కూడిన విద్య, ఆధ్యాత్మిక చైతన్యంతోనే అభివృద్ధి చెందిన భారత దేశాన్ని నిర్మించగలమన్నారు. బాల్యం నుంచే సమాజంలో మార్పు తీసుకురావాలని ఉద్దేశంతో బ్రహ్మకుమారి చేపట్టిన అవగాహన కార్యక్రమాలను ఎమ్మెల్యే అభినందించారు. ఒక విద్యార్థి చెడిపోతే ఆ కుటుంబం మొత్తం నష్టపోతుందని, అదే విద్యార్థి మంచి మార్గంలో నడిస్తే కుటుంబానికి దిక్సూచిగా మారతాడన్నారు. తల్లిదండ్రులు పిల్లల అవసరాలు తీర్చడంతో పాటు, వారి చదువు, ప్రవర్తన, స్నేహాలపై కూడా దృష్టి సారించాలన్నారు. యుక్తవయసులో స్నేహితుల ప్రభావం పిల్లలపై అధికంగా ఉంటుందని, తల్లిదండ్రులు నిరంతరం వారిని గమనిస్తూ సరైన మార్గాన్ని నిర్దేశించాలన్నారు.చరవాణిని సరైన రీతిలో వినియోగిస్తే ఉపయోగకరంగా ఉంటుందని, దుర్వినియోగం చేస్తే వారి జీవితాలు నాశనం అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే,గంజాయి,డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు,స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రెండో రోజూ ఘనంగా బంగారు వరలక్ష్మి కానుక లక్కీడ్రా-4 .

**270 మంది మహిళలకు బంగారు రూపులు, పట్టుచీరలు పంపిణీ చేసిన కంబాల దంపతులు**

**లక్కీడ్రాలో రూపులు రాని 1500 మందికి పట్టు చీరలు పంపిణీ.**





**కోరుకొండ ఆగస్టు 8**
తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం జంబూపట్నం గ్రామంలోని శ్రీ రాజా ఫంక్షన్ హాల్లో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రెండో రోజు శుక్రవారం సాయంత్రం కోరుకొండ మండలం పలుగ్రామాలకు సంబంధించి నిర్వహించిన, బంగారు వరలక్ష్మి కానుక సీజన్-4 లక్కీడ్రా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కోరుకొండ మండలం గ్రామాల నుంచి భారీగా మహిళలు, తరలివచ్చి పాల్గొన్నారు. తొలిత కంబాల శ్రీనివాసరావుకి జంబూపట్నం, గ్రామస్తులు, కూటమి నాయకులు, ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని నాట్య గణపతి స్వామివారిని కంబాల శ్రీనివాసరావు దర్శించుకున్నారు. అనంతరం ప్రాంగణానికి చేరుకున్న కంబాల శ్రీనివాసరావు, వారిసతీమణి పద్మావతి దేవి గంగారత్నం దంపతులకు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి, వేదమంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందించారు. అనంతరం వరలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన, కంబాల దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళా మూర్తుల్లో హైందవ చైతన్యం పెంపొందించడం, కుటుంబ వ్యవస్థలో సనాతన ధర్మ విలువలను మరింత బలోపేతం చేయడం, శ్రావణమాసంలో ప్రతి పేద మహిళ ఆనందంగా వరలక్ష్మి వ్రతాన్ని జరుపుకోవాలనే సంకల్పంతోనే బంగారు వరలక్ష్మికానుకకార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. కుల మతాలకతీతంగా ప్రతి మహిళకు గౌరవం దక్కాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏడాది మరింత విస్తృతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలో మహిళలకు ఆర్థికంగా, సామాజికంగా, ఆధ్యాత్మికంగా ప్రోత్సాహం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవాకార్యక్రమాలు మరింతపెద్దఎత్తునకొనసాగిస్తామనన్నారు. అనంతరం కోరుకొండ మండలానికి చెందిన గ్రామాలకు సంబంధించి లక్కీడ్రా నిర్వహించారు. ఈ డ్రాలో గెలిపోందిన 270 మంది మహిళలకు బంగారు రూపులు, పట్టుచీరలు, పసుపు, కుంకుమను కంబాల శ్రీనివాసరావు దంపతులు ఉచితంగా పంపిణీ చేసారు. అలాగే లక్కీడ్రాలో గెలిపోందని 1500 మంది మహిళలకు పట్టు చీరలు, పసుపు, కుంకుమ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చీకటి వెనక వెలుగు" పుస్తకావిష్కరణ మరియు నాటక ప్రదర్శన.....





**మచిలీపట్నం,ఆగష్టు 8**
భావ తరంగిణి సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు భవిష్య రాసిన "చీకటి వెనుక వెలుగు " సందేశాత్మక నాటక పుస్తక ఆవిష్కరణ స్థానిక మహతి ఆడిటోరియంలో శనివారం సాయంత్రం నిర్వహించారు. అనంతరం అదే నాటకాన్ని ప్రదర్శించారు
ఈ సందర్భంగా జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ ఇటీవల సాంఘిక నాటకాల పట్ల ప్రేక్షక ఆదరణ పెరిగింది అన్నారు. ఈనాడు మన సంప్రదాయ కళలు ప్రపంచవ్యాప్తమై విలాజిల్లుతున్నాయన్నారు ఇటీవల భవిష్య పలు సందేశాత్మక నాటకాలు రాసి ప్రదర్శించటం అభినందనీయమన్నారు ప్రపంచ తెలుగు రచయితల సంఘ అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సభలో త్యాగరాజ సంగీత విద్యాపీఠం అధ్యక్షులు బి హెచ్ వి ఎల్ రాధాకృష్ణమూర్తి నాటక పుస్తకాన్ని ఆవిష్కరించగాసాహితీ మిత్రుల అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ తొలి ప్రతిని స్వీకరించారు.సాహితీవేత్త డాక్టర్ బి .ధన్వంతరి ఆచార్య గౌరవ అతిథిగా, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ డిప్యూటీ చీఫ్ మేనేజర్ టి .పెద్దిరాజు ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రసంగించారు.పంజాబ్ నేషనల్ బ్యాంక్ (ఉయ్యూరు)డిప్యూటీ మేనేజర్ కేశన మనో సత్య నందిని జ్యోతి ప్రకాశం చేయగా, గాయని విజయలక్ష్మి ప్రార్థనాగీతం ఆలోచించారు. కే .శిరీష సభకు స్వాగతం పలికారు అనంతరం భవిష్య రచన దర్శకత్వంలో రూపొందిన చీకటి వెనుక వెలుగు నాటకాన్ని ప్రదర్శించారు.
ఈ నాటకంలో ఆర్టీసీ అధికారి పెద్దిరాజు ఒక పాటకు నేపథ్యగానం అందించటం, అలాగే 91 సంవత్సరాల వయస్సు గల పోతిరెడ్డి విఠల గౌరీశ్వరి ప్రత్యేక పాత్రలో నీతిగా ప్రశాంతంగా,సంతృప్తికరంగా జీవించాలని తెలిపే పద్యాలు ఆలపిస్తూ అభినయించటం విశేషం.
"అర్థం లేని ఆరాటం అంతులేని పరుగు వీటి మధ్య మనిషి కోల్పోతున్న మనశ్శాంతిని తట్టి లేపే అంశం" తో కూడిన ఈనాటకంలో ఔత్సాహిక కళాకారులు రావినూతల సత్యనారాయణ , భవిష్య, డి.దత్తాత్రేయ శర్మ, వై.శ్రీరామ్, అద్దేపల్లి మల్లికార్జున ప్రసాద్, ఆర్ .వెంకటేశ్వర్రావు ,
కోసూరు ఈశ్వరరావు పి.శాంతి లు పాత్రలకు తగ్గట్టుగా అభినయించి నాటకాన్ని రక్తి కట్టించారు.

# చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

డి సి సి బి చైర్మన్ తుమ్మల రామస్వామి



**సామర్లకోట ఆగస్టు 8**
వర్షాకాలంలో పరిశుభ్రత పాటిస్తూ వ్యాధుల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మలరామస్వామిబాబుచిన్నారులకు మెరుగైన వైద్య సేవలుఅందించడంతో పాటు, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు వైద్య సిబ్బందికి సూచించారు. శనివారం సామర్లకోట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన తుమ్మల రామస్వామి బాబు, పలు ప్రాంతాలకు చెందిన చిన్నారులు పచ్చకామెర్ల వ్యాధితో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని వారిని పరామర్శించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, వారికి అందుతున్న వైద్యం, అవసరమైన మందుల లభ్యతపై ఆరా తీశారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులు, సిబ్బందినిఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రతి ఒక్కరూఆరోగ్యనియమాలను తప్పనిసరిగా పాటించాలనిసూచించారు. తాము తీసుకునే ఆహారం, తాగే నీరు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, సాధ్యమైనంత వరకు కాచి చల్లార్చిన నీటిని తాగాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పతో ఎప్పటికప్పుడుసమన్వయం చేసుకుంటూ వివరాలుతెలుసుకుంటున్నామని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన మందులుఅందుబాటులో ఉన్నాయని, చికిత్స పొందుతున్న వారిలో కొంతమంది ఆరోగ్యం మెరుగుపడుతోందని వైద్యులు తెలిపారని అన్నారు.రూ.70 కోట్లతో తాగునీటి సమస్యకు శాశ్వతపరిష్కారంసామర్లకోట, పెద్దాపురం పట్టణాల తాగునీటి సమస్యకుం శాశ్వత పరిష్కారం చూపేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తుమ్మల రామస్వామి బాబు తెలిపారు. సుమారు రూ.70 కోట్లతో గోదావరి, ఏలేరు జలాలను సమన్వయం చేసి, వాటిని ఫిల్టర్ చేసి రెండు పట్టణాలకు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ప్రయత్నాలుజరుగుతున్నాయని చెప్పారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సామర్లకోట, పెద్దాపురం ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.ప్రజల ఆరోగ్యం, తాగునీటి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు పూర్తయ్యేందుకు కొంత సమయం పడుతుందని, ప్రజలు ఓపికతో ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు దొమ్మేటి సరోజ్వాసు,పిట్టాజానకిరామారావు,టీడీపీ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, మంచెం సాయిబాబు, కంటే జగదీష్మోహన్ ,యర్లగడ్డ రవిచంద్ర ప్రసాద,, తుమ్మల ప్రసాద్, ఆసుపత్రి డైరెక్టర్ బొందలరామలక్ష్మి,మొటూరి నగేష్, అత్తిలి కృష్ణ, పెంకే వెంకటలక్ష్మి,,బలుసు వాసు,జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాలపై తాడేపల్లిగూడెంలో కొనసాగిన వైసీపీ మూడవ రోజు రిలే నిరాహార దీక్ష

వైసీపీ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు



డీఎస్సీ--2025 నియామకాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు ఆధ్వర్యంలో పోలీస్ ఐలాండ్ వద్ద రెండవ రోజు రిలే నిరాహార దీక్ష జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో పారదర్శకత పాటించలేదని, అర్హులైన అభ్యర్థులను పక్కనపెట్టి అధికార పార్టీ అనుచరులకు ఉద్యోగాలు కట్టబెట్టారని ఆరోపించారు. స్పోర్ట్స్ కోటా పేరుతో అక్రమంగా వెయిటేజ్ మార్కులు కలిపి నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు చేశారని విమర్శించారు.ఎన్నికల ముందు ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీని అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీ కుంభకోణంపై సీబీఐ విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నైతిక బాధ్యతతో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ దీక్షలో వైసీపీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, యువత,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసన తెలిపారు.

## పెడన నియోజకవర్గ ఇంచార్జ్ ఉప్పాల రాము బంటుమిల్లి లో నిర్వహించిన " రైతు రిలే నిరాహార దీక్ష " కార్యక్రమం



కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గ ఇంచార్జ్ ఉప్పాల. రాము గారి ఆధ్వర్యంలో బంటుమిల్లి లో నిర్వహించిన " రైతు రిలే నిరాహార దీక్ష " కార్యక్రమంలో పాల్గొని శ్రీ ఉప్పాల.రాము గారికి మరియు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి ఉప్పాల. హారిక రాము కి, రైతులకు సంఘీభావం తెలియజేసిన గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు శ్రీ సంగా. మధుసూదన రావు మరియు మాజీ స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ కారుమంచి. కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజు చేరుకున్న రిలే నిరాహార దీక్ష,,స్వచ్ఛందంగా మద్దతు తెలియజేస్తున్న ప్రజానీకం..





సాగునీటి కోసం ఆమరణ నిరాహార దీక్ష కైనా సిద్ధం.ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి మరియు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించిన ఉప్పాల రాము శ్రీమతి హారిక బంటుమిల్లిలో ఏర్పాటు చేసిన నిలే నిరాహార దీక్ష కార్యక్రమం పాల్గొన్న పెడన నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ఉప్పాల రాము గారు మరియు కృష్ణాజిల్లా జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి ఉప్పాల హారిక ,రెండు రోజులుగా గూడూరు, పెడనలో దీక్ష చేసిన ఆయన శనివారం బంటుమిల్లిలో కొనసాగించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాగునీరు ఇచ్చేవరకు దీక్షలు ఆపబోమన్నారు. ఇప్పుడు ఇచ్చి తరువాత ఆపితే మళ్లీ దీక్షకు కూర్చుంటానని రాము హెచ్చరించారు..ఈ దీక్షకు పెద్ద సంఖ్యలో రైతులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు మద్దతు తెలిపారు...బి

## చిన్న ఉల్లింగీపాలెంలో రుద్రార్చన -- సిందూరార్చన

విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణ జిల్లా వారి ఆధ్వర్యంలో



ప్రతినిధి) శనివారం రాత్రి 7.00 గంటలకు విశ్వ హిందూ పరిషత్ కృష్ణ జిల్లా ఆధ్వర్యంలో చిన్న ఉల్లింగీపాలెంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో రుద్రార్చన -- సిందూరార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో శ్రీ కూనపురెడ్డి శ్రీనివాసరావు, శ్రీ ఘంటసాల సురేష్, శ్రీమతి లంకిశెట్టి నీరజ, శ్రీ దూళిపాల రాము, శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, శ్రీ ప్రసన్నాంజనేయులు, శ్రీమతి సుభాషిణి, శ్రీ రవివర్మ, శ్రీ మోహనరావు, శ్రీ రాజేష్, శ్రీ నరేష్, శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ నాంచారయ్య, శ్రీ కుర్మానేని వంశీ, శ్రీ వర్రె రాజశేఖర్, ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 52 మంది మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని రుద్రార్చన -- సిందూరార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.దైవభక్తి మనకు ఆధ్యాత్మిక శక్తిని, సంస్కృతి పట్ల గౌరవాన్ని అందిస్తే, దేశభక్తి మనలో దేశం పట్ల బాధ్యతను, సమాజం పట్ల సేవాభావాన్ని పెంపొందిస్తుంది. భగవంతుని పట్ల భక్తితో పాటు మాతృభూమి పట్ల భక్తి, సమాజం పట్ల బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉండాలని కార్యక్రమంలో సందేశం ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను జిల్లా ప్రభారి శ్రీ పీవీఎస్ నాయుడు మరియు జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ అభినందించారు.శ్రీ వర్రె రాజశేఖర్ పాల్గొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ధార్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

# 'వికసిత్ భారత్' సాకారంలో యువతదే కీలక పాత్ర

ప్రపంచం, సాంకేతికత వేగంగా మారుతున్నాయని, ఎవరైతే నిరంతరం నేర్చుకుంటారో వారే విజయం సాధిస్తారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. యువత నిత్య విద్యార్థుల్లాగా ఉంటూ, ఏదో ఒకటి తెలుసుకోవాలనే ఉత్సుకతను ఎల్లప్పుడూ సజీవంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. సవాళ్లను ఎదుర్కొనే ధైర్యం ఉన్నవారికి, అవే అవకాశాలుగా మారుతాయని పేర్కొన్నారు. భారత్ ప్రస్తుతం అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తోందని, యువత కోసం కొత్త రంగాలు ఉద్భవిస్తున్నాయని చెప్పారు. దిల్లీ ఐఐటీ 57వ స్నాతకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఐఐటీ దిల్లీలో ప్రారంభించిన కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమాలకు మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఒకప్పుడు సెమీకండక్టర్ల రంగంలో భారత్ సత్తాను కొందరు శంకించారని, అయితే ఇప్పుడు తొలి సెమీకండక్టర్ యూనిట్‌లో ఉత్పత్తి ప్రారంభమైందని గుర్తుచేశారు. "ఈరోజు ప్రపంచం అత్యంత వేగంగా మారుతున్న తరుణంలో మీరు ఈ ఇన్‌స్టిట్యూట్ నుంచి బయటకు అడుగుపెడుతున్నారు. నేడు ప్రపంచ వ్యూహాత్మక సమీకరణాలు చాలా వేగంగా మారుతున్నాయి. గ్లోబల్ పవర్ బ్యాలెన్స్ కూడా అనుక్షణం మారుతోంది. దీని వెనుక ఉన్న అతిపెద్ద శక్తి టెక్నాలజీ వేగం. రానున్న 20 నుంచి 30 ఏళ్లలో ప్రపంచం ఎలా ఉంటుందని ఈరోజు ఎవరూ కచ్చితంగా చెప్పలేరు. కానీ , మార్పుల పర్వం వచ్చినప్పుడల్లా సవాళ్లు కూడా వస్తుంటాయి. అలాగే కొత్త అవకాశాలు కూడా పుట్టుకొస్తాయి. ప్రపంచం మారుతుంది, టెక్నాలజీ మారుతుంది, పరిశ్రమలు మారుతాయి, వృత్తులు కూడా మారుతాయి. కానీ వీటన్నింటి మధ్య నా మాట ఒకటి గుర్తుంచుకోండి. ఎవరైతే నిత్య విద్యార్థిగా ఉంటారో వారే గెలుస్తారు. జీవితంలో ఎప్పుడూ కుతూహలం కలిగి ఉండి,



వికసిత్ భారత్ కోసం విద్యార్థులు తమవంతు పాత్ర పోషించాలి. కొత్త సవాళ్లకు కొత్త పరిష్కారాలను కనుగొనే ధైర్యం ఎవరికైతే ఉంటుందో, ఆ సవాళ్లే వారికి అవకాశాలుగా మారుతాయి."

**'వికసిత్ భారత్' సాకారంలో యువతదే కీలక పాత్ర**

'వికసిత్ భారత్' సాకారం చేయడంలో ?యువత తీసుకునే నిర్ణయాలే కీలక పాత్ర పోషిస్తాయని మోదీ పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా పురోగమిస్తున్నందున ప్రపంచ వ్యూహాత్మక సమీకరణాలు, అధికార సమతుల్యత నిరంతరం మారుతున్నాయని తెలిపారు. వికసిత్? భారత్ లక్ష్యాన్ని సాధించడానికి ఆర్థిక, సాంకేతిక, పారిశ్రామిక స్వావలంబన అవసరమని పిలుపునిచ్చారు. ప్రతి తరానికి కొన్ని సవాళ్లు, జాతీయ బాధ్యతలు ఉంటాయని, విద్యార్థులు తమ జీవితంలో రానున్న 35 ఏళ్లలో తీసుకునే నిర్ణయాలు 'వికసిత్ భారత్' ప్రయాణాన్ని ప్రభావితం చేస్తాయని తెలిపారు. యువ శక్తి తీసుకునే ప్రతి నిర్ణయం దేశానికి ఎలా ఉపయోగపడుతుంది, దేశ అవసరాలను ఎలా తీరుస్తుందనే కోణంలో ఉండాలని సూచించారు.

**స్వావలంబన అనేది వికసిత్ భారత్ అభివృద్ధికి పునాది**

ప్రతి రంగంలో స్వావలంబన అనేది వికసిత్ భారత్ అభివృద్ధికి పునాది అని మోదీ పేర్కొన్నారు. దేశంలో 'చిప్ నుంచి షిప్' వరకు ప్రతిదీ మన యువత చేతుల మీదుగానే తయారవుతుందని ఆయన నొక్కి చెప్పారు. డ్రోన్ వంటి సాంకేతిక రంగాల్లో యువత కొత్త అవకాశాలను సృష్టిస్తోందని తెలిపారు. వాటి సహాయంతో వ్యవసాయం, మందుల సరఫరా, దేశ రక్షణ, భద్రతలో సహాయపడుతున్నాయని చెప్పారు. యువ శక్తి ఆవిష్కరణల కోసం ఏఐ, డేటా కేంద్రాలు ఎదురుచూస్తున్నాయని, భారత్ సరికొత్త పరిశోధనలు కోరుకుంటోందని అన్నారు. అలాగే, అకాడమిక్ మౌలిక సదుపాయాలు మరింతగా పెంచామని, పరిశోధనల రంగానికి రూ.లక్ష కోట్ల నిధులు కేటాయించామని స్పష్టం చేశారు. కాగా, ఈ స్నాతకోత్సవంలో 587 మంది ౹ాఐఐ స్కాలర్లతో సహా మొత్తం 3వేల మందికి పైగా విద్యార్థులు తమ పట్టాలను అందుకున్నారు. విద్యార్థులకు రాష్ట్రపతి స్వర్ణ పతకం, డైరెక్టర్ స్వర్ణ పతకం, శంకర్‌దయాళ్ శర్మ స్వర్ణ పతకం, పర్‌ఫెక్ట్ టెన్ స్వర్ణ పతకాలను మోదీ బహూకరించారు.

**'పరం ప్రజ్ఞ'ను ప్రారంభించిన ప్రధాని**

ఇదిలా ఉండగా, స్నాతకోత్సవ కార్యక్రమంలో భాగంగా ఐఐటీ దిల్లీ సోనిపత్ క్యాంపస్‌లో ఏఐ ఆధారిత సూపర్ కంప్యూటింగ్ కేంద్రమైన 'పరం ప్రజ్ఞ'ను మోదీ ప్రారంభించారు. ఇది కృత్రిమ మేధ(ఏఐ) సామర్థ్యాలతో పనిచేసే అత్యంత ఆధునిక హై-పర్‌ఫార్మెన్స్ కంప్యూటింగ్ వ్యవస్థ. ఇది డేటా సైన్స్, అధునాతన కంప్యూటింగ్?, అంతర్విభాగ పరిశోధన రంగాల్లో సామర్థ్యాలను గణనీయంగా పెంచుతుందని ప్రధానమంత్రి కార్యాలయం పేర్కొంది.

# దేశ స్వాతంత్ర్యం కోసం బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేసిందేం లేదు

బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఎలాంటి పాత్ర పోషించలేదని ఆరోపించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడింది కాంగ్రెస్ పార్టీయేనని, దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కూడా కాంగ్రెస్ నిరంతరం కృషి చేసిందని అన్నారు. ఈ మేరకు ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో ఖర్గే పలు వ్యాఖ్యలు చేశారు

స్వాతంత్ర్యం పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఎలాంటి సహకారం లేదని ఖర్గే అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లిన ఆర్ఎస్ఎస్ సభ్యుడు ఎవరైనా ఉన్నారా? బీజేపీకి చెందిన వారు ఎవరైనా స్వాతంత్ర్యం ఉద్యమంలో జైలుకు వెళ్లారా? అంటూ ఆయన ప్రశ్నించారు. ఒకవేళ ఎవరైనా జైలుకు వెళ్లినా వారు తొలుత కాంగ్రెస్‌లో ఉండి ఆ తర్వాత అటువైపు వెళ్లిన వారై ఉంటారని వ్యాఖ్యానించారు. బీజేపీ నేతలెవరూ స్వాతంత్ర్యం ఉద్యమంలో పాల్గొన్న దాఖలాలు లేవని ఆరోపించారు.

**'దేశభక్తిపై మాకు పాఠాలు చెబుతారా?'**

భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్యం ఉద్యమంలో భాగస్వామ్యం లేకపోయినా బీజేపీ నేతలు కాంగ్రెస్‌కు దేశభక్తిపై పాఠాలు, నీతులు చెబుతుంటారని ఖర్గే విమర్శించారు. అసలైన దేశభక్తులు కాంగ్రెస్ పార్టీకి చెందినవారేనని అన్నారు. కాంగ్రెస్ ఎవరినీ భయపడదని, ఎవరూ తమను భయపెట్టలేరని స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం ఉద్యమంలో కాంగ్రెస్ పోషించిన పాత్రను ప్రజలు గుర్తుంచుకోవాలని ఆయన కోరారు.



**రాహుల్ గాంధీపై ప్రశంసలు**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటున్నారని ఖర్గే ప్రశంసించారు. యువత, రైతులు, విద్యార్థులు, పేదల సమస్యలను రాహుల్ గాంధీ నిరంతరం ప్రస్తావిస్తున్నారని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన దేశవ్యాప్తంగా ప్రజలను కలుస్తున్నారని పేర్కొన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ భారత్ జోడో యాత్ర చేపట్టారని ఖర్గే గుర్తు చేశారు. దేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఆయన ప్రజల్లోకి వెళ్లారని అన్నారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు రాహుల్ నిరంతరం పర్యటిస్తున్నారని చెప్పారు. బీజేపీలో ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకునే నాయకుడు ఎవరైనా ఉన్నారా? అని ఖర్గే ప్రశ్నించారు.

**క్విట్ ఇండియా ఉద్యమంతోనే!**

1942 ఆగస్టు 8వ తేదీన మహాత్మా గాంధీ ప్రారంభించిన క్విట్ ఇండియా ఉద్యమాన్ని మల్లికార్జున ఖర్గే గుర్తు చేసుకున్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆ రోజు ఎంతో కీలకమైందని చెప్పారు. డూ ఆర్ డై, క్విట్ ఇండియా నినాదాలతో మహాత్మా గాంధీ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేశారని తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమంతో దేశ ప్రజల్లో బ్రిటిష్ పాలనపై వ్యతిరేకత మరింత పెరిగిందని అన్నారు. ప్రజలంతా ఒక్కటై స్వాతంత్ర్యం కోసం పోరాడారని చెప్పారు. చివరకు బ్రిటిష్ పాలకులు దేశాన్ని విడిచి వెళ్లాల్సి వచ్చిందని పేర్కొన్నారు. అలాంటి చారిత్రక రోజున హల్ద్వానీలో భారీ బహిరంగ సభ జరగడం ఆనందగా ఉందని అన్నారు.

**ఉత్తరాఖండ్ త్యాగాలను కొనియాడిన ఖర్గే**

ఉత్తరాఖండ్?ను దేవభూమిగా పేర్కొన్న మల్లికార్జున ఖర్గే, ఆ ప్రాంతానికి దేశ రక్షణలో కూడా ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. కుమావోం, గర్వాల్ రెజిమెంట్లు దేశవ్యాప్తంగా ఎంతో పేరు పొందాయని చెప్పారు. ఆ ప్రాంతం నుంచి ఎంతోమంది సైనికులు దేశ రక్షణ కోసం సేవలందించారని గుర్తు చేశారు. దేశానికి తొలి పరమ్ వీర్ చక్ర అవార్డు అందుకున్న వీర సైనికుడు కూడా ఆ ప్రాంతం నుంచే వచ్చారని ఖర్గే పేర్కొన్నారు. దేశ రక్షణలో ఉత్తరాఖండ్ ప్రజల పాత్రను ఆయన కొనియాడారు. సరిహద్దుల్లో దేశాన్ని కాపాడుకున్న సైనికులకు ప్రజలంతా గర్వపడాలని అన్నారు.

# సరిహద్దులకు 1కి.మీ పరిధిలో విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయొద్దు

దేశ సరిహద్దుల వెంబడి పునరుత్పాదక ఇంధన, విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. జాతీయ భద్రతకు ఎలాంటి ముప్పు తలెత్తకుండా సరిహద్దు ప్రాంతాల్లో సోలార్, విండ్, హైబ్రిడ్ ప్రాజెక్టుల ఏర్పాటును నియంత్రించాలని కేంద్ర హోంశాఖ నిర్ణయించింది. అందులో భాగంగా నియంత్రణ రేఖ, వాస్తవాధీన రేఖ, అంతర్జాతీయ సరిహద్దు నుంచి ఒక కిలోమీటర్ పరిధిలో కొత్తగా ఎలాంటి సౌర, పవన, హైబ్రిడ్ పునరుత్పాదక ప్రాజెక్టులను ఏర్పాటు చేయకూడదని శనివారం స్పష్టం చేసింది. సరిహద్దు నుంచి 50 కిలోమీటర్ల పరిధిని సున్నిత ప్రాంతంగా కేంద్ర హోంశాఖ గుర్తించింది. ఆ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న అన్ని సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులకు కేంద్ర హోంశాఖ నుంచి భద్రతా అనుమతి తప్పనిసరి. అయితే సరిహద్దు నుంచి ఒక కిలోమీటర్ వరకు మాత్రం ఎలాంటి ప్రాజెక్టు కార్యకలాపాలకు అనుమతి ఉండదు. ఒక కిలోమీటర్ నుంచి 50 కిలోమీటర్ల మధ్య ప్రతిపాదించే ప్రాజెక్టుల భద్రతా అనుమతిని కేంద్ర హోంశాఖ కేసుల వారీగా పరిశీలిస్తుంది. అదే విధంగా అంతర్జాతీయ సరిహద్దు నుంచి ఒక కిలోమీటర్ నుంచి 20 కిలోమీటర్ల పరిధిలోని ప్రాజెక్టులకు రక్షణశాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ అవసరం. ఆ అనుమతిని కూడా ప్రాజెక్టు స్వభావం, ప్రాంతం, భద్రతా పరిస్థితులను బట్టి కేసుల వారీగా పరిశీలిస్తారు.

**సరిహద్దు దేశాల సిబ్బందిపై ఆంక్షలు**

ప్రాజెక్టుల నిర్మాణం, అమలు కోసం సరిహద్దు దేశాలకు చెందిన ఇంజినీర్లు, సిబ్బంది, ఉద్యోగులు, కార్మికులను నియమించడంపైనా కేంద్రం ఆంక్షలు విధించింది. ముఖ్యంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, చైనాకు చెందిన వ్యక్తులను కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతి లేకుండా ప్రాజెక్టు పనుల్లో నియమించకూడదు. ప్రాజెక్టు అమలు సంస్థకు చెందిన సిబ్బందిని క్షేత్రస్థాయిలోకి పంపించే ముందు వారి వివరాలను ముందస్తుగా ధ్రువీకరించాల్సి ఉంటుంది. అంతర్జాతీయ సరిహద్దు వద్ద విధులు నిర్వహిస్తున్న స్థానిక పోలీసులు, సరిహద్దు భద్రతా దళం ఇచ్చే సూచనలను ప్రాజెక్టు సిబ్బంది తప్పనిసరిగా పాటించాలి. విదేశీ పౌరులు సరిహద్దు ప్రాంతాల్లోకి ప్రవేశించినప్పుడు వారి కదలికలను పర్యవేక్షించాలని మార్గదర్శకాల్లో కేంద్రం పేర్కొంది.

ప్రాజెక్టు నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు ప్రత్యేక పోలీసు ఔట్‌పోస్టును ఏర్పాటు చేయాలని కూడా సూచించింది.



సరిహద్దు ప్రాంతాల్లో ప్రాజెక్టుల కోసం కేటాయించిన భూమిని విదేశీ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా బదలాయించకూడదని హోంశాఖ స్పష్టం చేసింది. ఇందుకు కేంద్ర హోంశాఖ భద్రతా అనుమతి కూడా తీసుకోవాలి. ప్రాజెక్టులో విదేశీ పెట్టుబడులు ఉంటే అదనంగా పరిశ్రమల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య విభాగం కు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానానికి అనుగుణంగా సంబంధిత అనుమతులు పొందాల్సి ఉంటుంది.

**దరఖాస్తు ప్రక్రియలో మార్పులు**

సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న అన్ని సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులకు సంబంధించిన దరఖాస్తులను కేవలం కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖకే సమర్పించాలి. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయింపునకు ఇచ్చిన సూత్రప్రాయ ఆమోదంతో పాటు ప్రాజెక్టు ప్రాంతానికి సంబంధించిన పూర్తి వివరాలను కూడా దరఖాస్తులో పేర్కొనాలి. కొత్త, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ ఈ ప్రతిపాదనలను భద్రతా అనుమతి కోసం హోంశాఖకు, అవసరమైన చీూజ కోసం రక్షణశాఖకు పంపుతుంది. హోంశాఖ భద్రతా అనుమతి, రక్షణశాఖ నుంచి చీూజ వచ్చిన తర్వాతే ప్రాజెక్టుపై తుది నిర్ణయాన్ని ప్రాజెక్టు ప్రతిపాదకులకు తెలియజేస్తారు. సరిహద్దు వెంబడి ప్రాజెక్టు నిర్మాణాలు చాలా దూరం వరకు అంతర్జాతీయ సరిహద్దుకు సమాంతరంగా విస్తరించకుండా భూమి కేటాయింపులు ఉండేలా చూడాలని కొత్త, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖకు సూచించారు.

**యాంటీ డ్రోన్ వ్యవస్థ తప్పనిసరి**

సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ప్రాజెక్టులు సమగ్ర భద్రతా ఏర్పాట్లు కలిగి ఉండాలి. యాంటీ డ్రోన్ వ్యవస్థ వంటి భద్రతా పరికరాలను ఏర్పాటు చేయాలి. వీటిని కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (జ×ూఖీ) లేదా రాష్ట్ర పోలీసులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. ఆ భద్రతా పరికరాల ఏర్పాటు, నిర్వహణకు అయ్యే ఖర్చును మాత్రం ప్రాజెక్టు ప్రతిపాదకులే భరించాలి. అత్యవసర పరిస్థితుల్లో సరిహద్దు భద్రతా దళాలు, సాయుధ బలగాలు ఉపయోగించుకునేలా ప్రాజెక్టు ప్రాంతంలో తగినంత వెడల్పైన రహదారులను ఏర్పాటు చేయాలని కూడా కేంద్రం సూచించింది. సరిహద్దుకు సమీపంలోని సున్నిత ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలను ఆకర్షించే విధంగా వసతి గృహాలు, క్యాంటీన్లు, హౌసింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయకూడదని మార్గదర్శకాలు చెబుతున్నాయి. భద్రతా పరంగా సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న సౌకర్యాలను ఈ ప్రాంతంలో అనుమతించకూడదు. హోటళ్లు, వసతి సదుపాయాలు సరిహద్దు నుంచి కనీసం 5 కిలోమీటర్ల దూరంలో ఉండాలి. అయితే క్యాంటీన్లను ప్రాజెక్టు ప్రాంగణంలోనే ఏర్పాటు చేసుకోవచ్చు.

**నిర్మాణాల ఎత్తుపైనా పరిమితి**

సరిహద్దు ప్రాంతాల్లో సివిల్ నిర్మాణాల ఎత్తుపై కూడా కేంద్రం పరిమితులు విధించింది. సరిహద్దు నుంచి 1 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలో నిర్మాణాల ఎత్తు గరిష్ఠంగా 3 మీటర్లు ఉండాలి. 8 నుంచి 20 కిలోమీటర్ల పరిధిలో 5 మీటర్లకు, 20 నుంచి 50 కిలోమీటర్ల పరిధిలో 15 మీటర్లకు ఎత్తును పరిమితం చేశారు. ప్రాజెక్టుల నిర్వహణ, కార్యకలాపాలకు సంబంధించిన సివిల్ మౌలిక సదుపాయాలకు ఆ నిబంధనలు వర్తిస్తాయి. ఆ కొత్త మార్గదర్శకాలు జారీ చేయడానికి ముందే కేంద్ర హోంశాఖ నుంచి భద్రతా అనుమతి పొందిన ప్రాజెక్టులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని హోంశాఖ స్పష్టం చేసింది. అలాగే రక్షణశాఖ నుంచి ఇప్పటికే చీూజ పొందిన ప్రాజెక్టులకు కూడా కొత్తగా దరఖాస్తు అవసరం లేదు. సరిహద్దు ప్రాంతాల్లో సౌర, పవన, హైబ్రిడ్ ఇంధన ప్రాజెక్టులకు సంబంధించి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తుండటంతో ఆ మార్గదర్శకాలను రూపొందించినట్లు హోంశాఖ తెలిపింది.

## 'మహిళా రిజర్వేషన్లకు షరతులెందుకు?'

మహిళా రిజర్వేషన్ల అమలుపై అధికార, ప్రతిపక్షాల మధ్య మరోసారి మాటల యుద్ధం మొదలైంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ ఎలాంటి షరతులు లేకుండా మద్దతు ఇవ్వాలని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ఎంపీ రాహుల్ గాంధీ గట్టిగా స్పందించారు. మహిళలకు శాసనసభల్లో రిజర్వేషన్లు కల్పించే 2023 నాటి చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలును లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అయిన డీలిమిటేషన్‌తో ఎందుకు ముడిపెడుతున్నారని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా ఈ విషయం తనకు మరింత బాగా తెలిసి ఉండాలని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. 2023లో పార్లమెంటు ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టానికి కాంగ్రెస్ పూర్తి మద్దతు ఇచ్చిందని గుర్తుచేశారు. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించే సమయంలో కాంగ్రెస్ తన వైఖరిని స్పష్టంగా వెల్లడించిందన్నారు. అయితే చట్టం ఆమోదమై దాదాపు మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు దాని అమలును డీలిమిటేషన్‌తో అనవసరంగా ముడిపెట్టాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. 2023 నాటి చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

**అసలేం జరిగిందంటే?**

మహిళా శక్తి గురించి రాహుల్ గాంధీ మాట్లాడిన వీడియోను కాంగ్రెస్? ఎక్స్?లో విడుదల చేసింది. అందులో భారత మహిళల శక్తి బందీగా ఉండిపోయిందని, రాజకీయాలు, వ్యాపారాల్లోనే కాదు, సొంతింట్లో కూడా తమను తాము వ్యక్తపరచుకునే అవకాశం దొరకట్లేదని అన్నారు. కనీసం ఊహించుకునే స్వేచ్ఛ లేదని, వీధుల్లో సౌకర్యవంతంగా నడవలేకపోతున్నారని పేర్కొన్నారు. మహిళలు తమను తాము వ్యక్తపరచుకోలేని ఏ దేశమూ విజయం సాధించలేదని భావిస్తున్నట్లు చెప్పారు. మహిళల భాగస్వామ్యం లేకపోతే, వారి గళం వినిపించే అవకాశం రాకపోతే, మన దేశం అసంపూర్ణంగా, కుంటుపడిన స్థితిలోనే ఉంటుందని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చేయడమే తాను చేసే రాజకీయాల్లో కీలకమైన అంశమని అన్నారు.

**రాహుల్ ఆలోచనా విధానంలో మార్పు : కిరణ్ రిజిజు**

దీనిపై కిరణ్ రిజిజు స్పందిస్తూ కాంగ్రెస్?పై విమర్శలు చేశారు. మహిళల విషయంలో రాహుల్ గాంధీ ఆలోచనా విధానంలో మార్పు కనిపిస్తోందని తెలిపారు. అదే స్ఫూర్తితో మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ షరతులు లేని మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ వ్యాఖ్యలకే రాహుల్ గాంధీ తాజాగా సమాధానమిచ్చారు. కాంగ్రెస్ ఇప్పటికే బిల్లుకు మద్దతు తెలిపిందని, కొత్తగా మద్దతు ప్రకటించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బదులుగా ఆమోదించిన చట్టాన్ని అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు.

**మహిళలకు 33 శాతం రిజర్వేషన్**

2023లో తీసుకొచ్చిన నారీ శక్తి వందన్ అధినియమ్ ద్వారా లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ప్రతిపాదన ఉంది. మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచడం ఈ చట్టం ప్రధాన ఉద్దేశం. ఈ చట్టం పార్లమెంటులోని రెండు సభల్లోనూ ఆమోదం పొందింది. అయితే దాని అమలుకు సంబంధించిన తదుపరి ప్రక్రియ ముందుకు సాగలేదు. రాజ్యాంగ సవరణకు సంబంధించిన 131వ సవరణ బిల్లు లోక్‌సభలో అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ సాధించలేక ఏప్రిల్ 17న వీగిపోయింది. మహిళా రిజర్వేషన్ల అమలును డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత చేపట్టాలన్న నిబంధనపై కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన రెండింటినీ ఒకదానితో ఒకటి అనుసంధానం చేయకూడదన్నది విపక్షాల ప్రధాన డిమాండ్. లోక్‌సభలో రాష్ట్రాల వారీగా స్థానాల సంఖ్యను పునఃపరిశీలించే డీలిమిటేషన్ ప్రక్రియపై కూడా విపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాలకు భవిష్యత్తులో ప్రాతినిధ్యం తగ్గే అవకాశం ఉందన్న వాదనలతో ఈ అంశంపై రాజకీయ చర్చ కొనసాగుతోంది.

## చైనా మ్యాప్ వార్‌కు భారత్ గట్టి కౌంటర్..

అరుణాచల్ ప్రదేశ్ విషయంలో చైనా దూకుడుకు కళ్లెం వేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 27 వ్యూహాత్మక ప్రాంతాలకు అధికారికంగా పేర్లను ఖరారు చేసింది. ఈ పేర్లను సర్వే ఆఫ్ ఇండియా మ్యాపుల్లో చేర్చనున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ జాబితాలో అప్పర్ సుబన్‌సిరి జిల్లాలోని లాంగ్జు, మాజా, బిసా వంటి కీలక సరిహద్దు గ్రామాలు ఉన్నాయి. వీటితో పాటు, జో లా, రిజా లా, పుకుర్ లా, థాగ్ లా అనే నాలుగు పర్వత కనుమలు, ఎత్తైన సంభో సరోవర్ సరస్సు, షేర్-ఎ-థాపా స్మారక చిహ్నం వంటి ప్రదేశాలు కూడా ఉన్నాయి. అంజావ్, చాంగ్‌లాంగ్, వెస్ట్ కామెంగ్, లోహిత్, తవాంగ్ జిల్లాల్లోని పలు ప్రాంతాలకు కూడా పేర్లను స్థిరీకరించారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని ప్రాంతాలకు చైనా పదేపదే కొత్త పేర్లు పెడుతూ వివాదం సృష్టిస్తున్న నేపథ్యంలో, భారత్ ఈ చర్యలు చేపట్టింది. ఈ ప్రాంతాలపై స్పష్టత ఇవ్వడం, ప్రజలకు అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రదేశాల్లో చాలా వరకు ఇప్పటికే భారత సైనిక మ్యాపుల్లో ఉన్నాయని, ఇప్పుడు సర్వే ఆఫ్ ఇండియా మ్యాపుల్లో చేర్చడం ద్వారా ప్రాదేశిక సరిహద్దులపై ఎలాంటి అస్పష్టత లేకుండా పోతుందని అధికారులు వివరించారు. 1959 నాటి లాంగ్జు ఘటన, 1962 యుద్ధంతో సంబంధం ఉన్న చారిత్రక ప్రదేశాలు కూడా ఈ జాబితాలో ఉండటం గమనార్హం. పేర్లు మార్చినంత మాత్రాన అరుణాచల్ ప్రదేశ్ తమ అంతర్భాగమన్న వాస్తవం మారదని భారత్ ఎప్పటికప్పుడు స్పష్టం చేస్తూనే ఉంది. ఈ తాజా నిర్ణయంతో తన ప్రాదేశిక సమగ్రత విషయంలో భారత్ ఎంత దృఢంగా ఉందో మరోసారి స్పష్టమైంది.

## ఒక సగం అక్కడ, మరో సగం ఇక్కడ

## రెండు జిల్లాల బార్డర్‌లో ప్రైమరీ స్కూల్

ఆ స్కూల్ రెండు జిల్లాల సరిహద్దులో ఉంది. పాఠశాలలో కొంత భాగం ఒక జిల్లాలో, ఇంకొక భాగం మరో జిల్లాలో ఉంది. అలాగే ఆ పాఠశాలను నిర్వహిస్తున్న జిల్లాలోని విద్యార్థులు ఆ స్కూల్‌లో చదవట్లేదు. పొరుగు జిల్లా స్టూడెంట్స్ అందులో విద్యనభ్యసిస్తున్నారు. ఇంతకీ ఆ స్కూల్ పేరేంటి? అది ఎక్కడుంది? ఏయే జిల్లాల బార్డర్‌లో ఉంది? తదితర విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం. బిహార్‌లోని పట్నా, నలంద జిల్లాల సరిహద్దులోని దక్షిణ్‌పుర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉంది. పరిపాలనాపరంగా ఆ పాఠశాల పట్నా జిల్లాలోని బెల్చి-కొరారి పంచాయతీ పరిధిలోకి వస్తుంది. అయితే ఆసక్తికరమైన విషయమేమిటంటే ఇక్కడ చదువుతున్న విద్యార్థులందరూ నలంద జిల్లాలోని హర్నౌట్ ప్రాంతానికి చెందినవారు. దక్షిణ్‌పుర్ గ్రామంలోని ఈ ప్రాథమిక పాఠశాల తూర్పు భాగం పట్నా జిల్లాలో ఉండగా, పశ్చిమ భాగం నలంద జిల్లా పరిధిలోకి వస్తుంది. దశాబ్దాల క్రితం ఏర్పాటైన ఈ స్కూల్‌ను పట్నా జిల్లా యంత్రాంగమే నిర్వహిస్తోంది. ఈ విచిత్రమైన సరిహద్దు విభజన వల్ల విద్యార్థులు, గ్రామస్థులు, స్కూల్ టీచర్స్ గందరగోళానికి గురవుతున్నారు. దక్షిణ్‌పుర్ ప్రాథమిక పాఠశాలలో మొత్తం 52 మంది పిల్లలు చదువుతున్నారని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అంజలి కుమారి తెలిపారు. రోజువారీ హాజరు సగటున 40-43 మంది వరకు ఉంటుందని పేర్కొన్నారు. తాము పట్నా జిల్లాలో ఉద్యోగం పొందామని చెప్పారు. అయితే తమ స్కూల్‌లో చదివే విద్యార్థుల ఆధార్ కార్డులలో వారి చిరునామాలో జిల్లా పేరు నలంద అని ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థులందరూ నలంద జిల్లా నుంచి తమ స్కూల్‌కు చదువుకోవడానికి వస్తారని వెల్లడించారు. రెండు జిల్లాల బార్డర్‌లో ఉన్న ఈ గ్రామంలో సుమారు 50 కుటుంబాలు నివసిస్తున్నాయని అన్నారు. అయితే గ్రామస్థులు, విద్యార్థులు సరైన మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "విద్యార్థులు స్కూల్‌కు రావడానికి సరైన రహదారి లేదు. వర్షాకాలంలో మట్టి రోడ్డు బురదమయమవుతోంది. అంతేకాకుండా గ్రామస్థుల్లో అవగాహన లోపం వల్ల దారి వెంబడి చెత్తాచెదారం పేరుకుపోతోంది. ఇంట్లో మరుగుదొడ్లు ఉన్నప్పటికీ వారు రోడ్డు పక్కనే బహిరంగంగా మలవిసర్జన చేస్తున్నారు. దీనివల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాతో పాటు మరో టీచర్ ఈ స్కూల్‌లో పనిచేస్తున్నారు. ప్రభుత్వం రోడ్డును వేయాలి. అలాగే స్కూల్‌లో ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలి" అని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అంజలి కుమారి విజ్ఞప్తి చేశారు.

RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
ప్రశ్నించడం అందరి హక్కు...
PEN SATTA Telugu Daily
ఆదివారం 9 ఆగస్టు 2026

## సంపాదకీయం

# విజయ్.. లెక్క పక్కా!

తమిళనాడులో కొత్తగా ఏర్పడిన టీవీకే సర్కారు ప్రవేశపెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్, ఓటు బ్యాంకు సెక్టార్‌ను ఆకర్షిస్తూనే.. రాష్ట్ర సమగ్రాభివృద్ధి విషయంలో జాగ్రత్తపడింది. దాదాపు ఆరు దశాబ్దాల తర్వాత ద్రవిడేతర పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ చారిత్రక బడ్జెట్, ఆర్థికాభివృద్ధి, సామాజిక సంక్షేమం, న్యాయం – ఈ మూడింటికీ సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్న తమిళనాడు దీర్ఘకాలిక వ్యూహాన్నే కొనసాగించడం విశేషం. ఇదే తమిళనాడును ఇతర రాష్ట్రాలనుంచి వేరు చేసే ప్రత్యేకతగా నిలుస్తోంది. విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం, పలు సంక్షేమ హామీలతో అధికారంలోకి వచ్చింది. మహిళలను లక్ష్యంగా చేసుకుని ప్రకటించిన రెండు ప్రజాకర్షక పథకాలకు రూ.1,300 కోట్లకు పైగా కేటాయింపులు జరిపారు. ఈ బంగారు సహాయ పథకాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెళ్లి చేసుకునే, ప్రసవించే అర్హులైన మహిళలకు లబ్ధి చేకూర్చనున్నాయి. ఈ రెండు పథకాలకూ లింగ సమానత్వం, ప్రజారోగ్యం కోణంలో విస్తృత ప్రాముఖ్యత ఉంది. ఇవి పరోక్షంగా ఖర్చులను తగ్గించి, పొదుపును పెంచుతాయి. ఉదాహరణకు, నవజాత శిశువుల పథకం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహిస్తుంది, తద్వారా ప్రయివేట్ ఆసుపత్రుల్లో అయ్యే భారీ ఖర్చులను తగ్గిస్తుంది. రాష్ట్రంలో ఇప్పటికే మొత్తం ప్రసవాల్లో దాదాపు 50 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరుగుతున్న నేపథ్యంలో, పటిష్ఠమైన ప్రభుత్వ వైద్య మౌలిక సదుపాయాలు ఉన్న రాష్ట్రానికి ఈ పథకం మరింత అర్థవంతం. డీఎంకే పాలనలో మహిళలు, పిల్లల భద్రతా లోపంపై గగ్గోలు పెట్టిన టీవీకే, అధికారంలోకి వచ్చాక పూర్తి మహిళా ప్రత్యేక చర్యల పోలీసు బలగాన్ని ప్రారంభించింది. ఈ బడ్జెట్‌లో సింగపెన్న్ టాస్క్ ఫోర్స్ కోసం రూ.354 కోట్లు కేటాయించారు. అయితే, గతంలోని ప్రభుత్వాలు కూడా మహిళా కేంద్రిత పోలీసింగ్‌ను ప్రవేశపెట్టడంలో ముందంజలో ఉన్నాయని గుర్తించాలి. అన్ని మహిళా పోలీస్ స్టేషన్లు, పింక్ పెట్రోల్ బృందాల ఏర్పాటు వీటికి నిదర్శనం.

యువత, పిల్లల్లో టీవీకే పార్టీకి భారీ అభిమాన వర్గం ఉంది. అంతేకాదు, ముఖ్యంగా పాఠశాల విద్యపై దృష్టి పెట్టడం తమిళనాడుకు దీర్ఘకాల సంప్రదాయం. దీనికి అనుగుణంగా, ఈ బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ.44,527 కోట్ల భారీ కేటాయింపు ప్రకటించారు. ఉచిత ల్యాప్‌టాప్‌లు, విస్తరించిన అల్పాహార పథకం, పాఠశాల మౌలిక సదుపాయాలు, హాస్టళ్ల నవీకరణకు గణనీయమైన పెట్టుబడులతో పాటు, లక్ష మంది విద్యార్థులకు వసతి కల్పించే సామర్థ్యంతో 200 సమీకృత హాస్టళ్ల నిర్మాణాన్నీ ప్రకటించారు. 3,734 ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణకు రూ.300 కోట్లు కేటాయించగా, పరిశుభ్రత, భద్రత లక్ష్యంగా 10,000 పాఠశాలల్లో 'సూపర్ క్లీన్, సూపర్ క్యాంపస్' కార్యక్రమాన్ని రూ.139 కోట్లతో ప్రారంభించనున్నారు. మునుపటి ప్రభుత్వం భారీ ప్రచారంతో 'నాన్ ముదల్వన్' నైపుణ్యాభివృద్ధి పథకాన్ని ప్రారంభించగా, టీవీకే ప్రభుత్వం తన సొంత 'వెట్రి స్కిల్ డెవలప్‌మెంట్' పథకాన్ని ప్రకటించింది. ఇది 13 లక్షలమందికి పైగా యువతకు పరిశ్రమ అనుకూల, ఉద్యోగావకాశాలున్న నైపుణ్యాలను అందించనుంది. చదువుకున్న యువతలో పెరుగుతున్న నిరుద్యోగాన్ని ఎదుర్కొనేందుకు ఈ పథకాలు దోహదపడతాయని భావిస్తున్నారు. అంతేకాకుండా, ఉన్నత విద్యాశాఖకు రూ.8,393 కోట్లు కేటాయించగా, మధురైలో ప్రత్యేక న్యాయ కళాశాలను 2027–28 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు కొత్త పారిశ్రామిక శిక్షణ సంస్థలను ఏర్పాటు చేయనున్నారు. 2036 నాటికి రాష్ట్రాన్ని 1.5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని ఆర్థిక మంత్రి ఎన్ మేరీ విల్సన్ పునరుద్ఘాటించారు.

పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలు తమను తాము సాంకేతిక కేంద్రాలుగా ప్రచారం చేసుకుంటూ, పెట్టుబడులను ఆకర్షించడంలో దూకుడుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో, తమిళనాడు తీవ్ర పోటీని ఎదుర్కొంటోంది. ఈ బడ్జెట్‌లో వెనుకబడిన జిల్లాల్లో అత్యాధునిక పారిశ్రామిక మౌలిక సదుపాయాల ఏర్పాటు, తూత్తుకూడి, తిరునల్వేలిలో అంతరిక్ష రంగాన్ని (మునుపటి ప్రభుత్వం ప్రారంభించినది) ప్రోత్సహించడం, రవాణా మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్ పార్కుల అభివృద్ధికి గణనీయమైన కేటాయింపులున్నాయి. తీరప్రాంతాల కోతను ఎదుర్కొనేందుకు, చేపల వేటపై ఆధారపడిన కుటుంబాలకు పరిహారం, పునరావాస చర్యలకు, పళ్లికరణై చిత్తడి నేల పునరుద్ధరణకు రూ.3,000 కోట్లతో ప్రత్యేక వాతావరణ బడ్జెట్‌పైనా దృష్టి ఉంది. దివంగత ముఖ్యమంత్రి జయలలిత ప్రారంభించిన ఉచిత పాడి ఆవుల పంపిణీ పథకాన్ని పునరుద్ధరించడంతో పాటు, బలహీన వర్గాల మహిళల కోసం కొత్త మేకల పెంపక కార్యక్రమాన్ని కూడా ప్రకటించారు. గ్రామీణ జీవనోపాధిని పశుసంపద రంగం ద్వారా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ఇది రూపొందింది. టెండర్లలో పారదర్శకత, "కట్" వసూళ్లను నిలిపివేయడం వంటి సంస్కరణాత్మక చర్యలను కూడా ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో ప్రస్తావించారు. రాజకీయ పోటీ, పరస్పర విమర్శలు, వాగ్బాణాలు పక్కనపెడితే, గత ప్రభుత్వాల మంచి కార్యక్రమాలను టీవీకే కొనసాగిస్తూ, తనదైన వినూత్న ఆలోచనలు, వ్యూహాలతో వాటిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరముంది. కొత్తగా ఏర్పడిన రాజకీయ పార్టీగా, కొత్త ముఖాలతో కూడిన బృందంతో టీవీకే, తన తొలి బడ్జెట్‌లోనే వేగంగా రాజకీయ మెళకువలు నేర్చుకుంటున్నట్టు స్పష్టమవుతోంది. అయితే, రాష్ట్రాన్ని 1.5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న తన ప్రతిష్ఠాత్మక లక్ష్య సాధనలో, పథకాల వాస్తవ అమలు విషయంలో మరింత తీవ్రమైన, విమర్శనాత్మక పరిశీలనకు పార్టీ సిద్ధపడాల్సి ఉంటుంది.

టీవీకే ప్రభుత్వానికి ఇది కేవలం తొలి అడుగు మాత్రమే. నిధుల కేటాయింపు సులభమే అయినా, క్షేత్రస్థాయిలో పారదర్శకంగా అమలు చేయడమే అసలైన సవాలు. మహిళా సంక్షేమ పథకాలు, విద్యా కేటాయింపులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు కాగితాలపై ఆకర్షణీయంగా కనిపించినా, వాటి ప్రయోజనం లబ్ధిదారులకు చేరినప్పుడే బడ్జెట్ సార్థకత నిరూపితమవుతుంది. ఆర్థిక క్రమశిక్షణను కాపాడుకుంటూనే సంక్షేమ హామీలను నెరవేర్చడం, పెరుగుతున్న రుణభారాన్ని నియంత్రించడం వంటి సవాళ్లు ప్రభుత్వం ముందున్నాయి. వచ్చే ఏడాది బడ్జెట్ నాటికి, ఈ పథకాల ఫలితాలు ఎంత మేరకు ప్రజలకు చేరాయో బేరీజు వేసుకోవడం ద్వారానే, టీవీకే పాలనా సామర్థ్యంపై అసలైన అంచనా వేయగలుగుతాం!

## పనికొచ్చే పలుకు




# నమ్మకమే.. అదృశ్య ఆయుధం!

ఏదైనా సాధించాలనే సంకల్పం ఉన్నప్పుడు, మనపై మనకుండే నమ్మకమే తొలి విజయం. అమెరికా మాజీ అధ్యక్షుడు థియోడర్ రూజ్‌వెల్ట్ చెప్పిన చిన్న మాట. కాని వ్యాఖ్య వెనుక లోతైన అర్థం, ప్రాముఖ్యత అర్థం చేసుకుంటే –పెద్ద మాటే! "నువ్వు సాధించగలవని గట్టిగా నమ్ము.. దాంతో సగం విజయం నీ సొంతమైనట్లే" అని అగ్రరాజ్య 26వ అధ్యక్షుడు థియోడర్ రూజ్‌వెల్ట్ పేర్కొన్నారు. కొన్ని మాటలు చాలా సరళంగా కనిపిస్తాయి, కానీ వాటిలో కొండంత బలముంటుంది. రూజ్‌వెల్ట్ చెప్పిన ఈ మాటలు కేవలం ఒక స్ఫూర్తి వాక్యం మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి జీవితంలో విజయాన్ని ఖాయం చేసే బలమైన పునాది. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులైనా, కొత్త వ్యాపారం ప్రారంభించే ఔత్సాహికులైనా, కెరీర్‌లో కొత్త ఎత్తులకు ఎదగాలనుకునే వారైనా.. ఆత్మవిశ్వాసమే విజయానికి తొలి మెట్టు అని ఈ సందేశం స్పష్టం చేస్తోంది.

బాహ్య ప్రపంచంలో ఎన్నో సవాళ్లు ఎదురైనప్పుడు మనల్ని ముందుకు నడిపించేది ఆత్మవిశ్వాసమే. మనం ఒక పని చేయగలమని బలంగా నమ్మినప్పుడు, సందేహాలు, భయాలు తొలగిపోతాయి. "సగం విజయం సాధించినట్లే" అంటే శ్రమ లేకుండానే విజయం వస్తుందని కాదు. మనసులోని ఆత్మసందేహాన్ని జయించడమే సగం విజయం. ఆత్మవిశ్వాసం ఉన్నప్పుడు అవకాశాలను పట్టుకోవడం, పొరపాట్ల నుంచి పాఠాలు నేర్చుకోవడం, కష్ట సమయాల్లోనూ నిలబడటం సాధ్యమవుతాయి. అయితే, కేవలం నమ్మకం మాత్రమే సరిపోదు. ఆ నమ్మకానికి తగిన కృషి తోడైనప్పుడే పూర్తి విజయం లభిస్తుంది.

తీవ్రమైన పోటీ, అనిశ్చితి నెలకొన్న ఈ కాలంలో చాలామంది ఒత్తిడికి గురవుతుంటారు. విమర్శలు, విఫలమవుతామనే ఆందోళన పురోగతిని అడ్డుకుంటాయి. ఇలాంటి సమయంలో రూజ్‌వెల్ట్ మాటలు దిశానిర్దేశం చేస్తాయి. పరిపూర్ణత కంటే నిరంతర ప్రయత్నమే ముఖ్యమని ఈ సందేశం గుర్తుచేస్తుంది. ప్రతిభ, కష్టపడే తత్వం ఉన్నప్పటికీ, ఆత్మవిశ్వాసం లేకపోతే అసలు మొదటి అడుగే పడదు. ప్రపంచంలో విజయం సాధించిన ప్రతి ఒక్కరూ తమ ప్రయాణాన్ని ఆత్మవిశ్వాసంతోనే ప్రారంభించారు. ఆత్మవిశ్వాసాన్ని పెంచుకునే 5 మార్గాలు. రోజువారీ జీవితంలో ఈ సూత్రాన్ని అమలు చేయడం వల్ల ఆలోచనా విధానంలో సానుకూల మార్పు వస్తుంది.

చిన్న లక్ష్యాలు: సాధ్యమయ్యే చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకోవడం. చిన్న విజయాల గుర్తింపు: సాధించిన ప్రతి చిన్న విజయాన్ని గుర్తించి ఆనందించడం. ఓటమి నుంచి పాఠాలు: ఓటమికి భయపడకుండా, లోపాలను సరిదిద్దుకోవడం. సానుకూల వాతావరణం: ప్రోత్సహించే వ్యక్తులతో సమయం గడపడం. నిరంతర పురోగతి: పరిపూర్ణత కోసం కాకుండా నిరంతరం మెరుగవ్వడంపై దృష్టి పెట్టడం.

ఎవరీ థియోడర్ రూజ్‌వెల్ట్?

1901నుంచి 1909 వరకు అమెరికా 26వ అధ్యక్షుడు. అమెరికా చరిత్రలోనే అత్యంత ప్రభావవంతమైన నాయకుడిగా నిలిచారు. రష్యా–జపాన్ యుద్ధాన్ని ముగించడంలో కీలక పాత్ర పోషించినందుకు 1906లో నోబెల్ శాంతి బహుమతి సాధించారు. ఆ బహుమతి పొందిన తొలి అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్. గొప్ప రచయితగా, చరిత్రకారుడిగా, సైనికుడిగా సేవలు అందించిన రూజ్‌వెల్ట్ 1919లో కన్నుమూశారు.

# పింక్ రథం! క్యాన్సర్‌పై యుద్ధం!!

*రాయలసీమ పల్లెల్లో క్యాన్సర్ నిర్ధారణకు 'పింక్ బస్' కొత్త ఆశగా మారింది. స్విమ్స్, టీటీడీ ప్రాణదాన ట్రస్ట్ సహకారంతో ఇప్పటివరకు 770 క్యాంపుల్లో 43 వేల మందికి ఉచిత స్క్రీనింగ్ నిర్వహించారు. అనుమానిత 4,500 మందిని తదుపరి పరీక్షలకు రిఫర్ చేయగా, 500 మందికి పూర్తిస్థాయి చికిత్స అందించారు. బస్సులోని వైద్య సిబ్బంది అంతా మహిళలే కావడం గ్రామీణ మహిళలకు మరింత భరోసానిస్తోంది. అయితే, స్థానిక సమన్వయ లోపం ఈ పథకం పూర్తి సామర్థ్యాన్ని అందుకోకుండా అడ్డుపడుతోంది.*




రాయలసీమ జిల్లాల్లో, ముఖ్యంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా పల్లెల్లో ఇప్పుడు 'పింక్ బస్' అనే పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టీటీడీ ప్రాణదాన ట్రస్ట్ సహకారంతో శ్రీ వేంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్), ఈ ప్రత్యేక వాహనాల ద్వారా ప్రజల ఇంటి గుమ్మం వద్దకే వెళ్లి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తోంది. దేశంలో క్యాన్సర్ ప్రధాన ఆరోగ్య సమస్యగా మారడం, అత్యధిక కేసులు వ్యాధి ముదిరిన దశలోనే బయటపడుతుండటం, స్క్రీనింగ్‌పై సరైన అవగాహన లేకపోవడం, అపోహల కారణంగా ఆసుపత్రులకు వెళ్లేందుకు ప్రజలు వెనుకాడుతుండటం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. దేశవ్యాప్తంగా ఏటా దాదాపు 14 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నట్టు వైద్య నిపుణుల అంచనా. వీటిలో ముఖ్యంగా మహిళలకు వచ్చే రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లు, స్త్రీ, పురుషులు ఇద్దరికీ వచ్చే నోటి క్యాన్సర్‌పై పింక్ బస్ ప్రధానంగా దృష్టి సారించింది. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారికి క్యాన్సర్ స్క్రీనింగ్, చికిత్స అందించే వసతులు లేని లోటును పూడ్చేందుకు, దాతల సహకారంతో ఒక్కో బస్సుకు దాదాపు రూ.3 కోట్ల వ్యయంతో రెండు పింక్ బస్సులను ఏర్పాటు చేశారు. తిరుపతివంటి పెద్ద నగరాలకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలంటే రూ.10 వేల వరకూ ఖర్చవుతుందని, దూరాభారం, ఆర్థిక భారం కారణంగా చాలామంది వెనుకంజ వేస్తారని గుర్తించి, వారి ఊళ్లకే వెళ్లి ఉచితంగా ఈ సేవలు అందిస్తున్నారు. క్యాన్సర్ నయం కాని వ్యాధి అనే భ్రమను తొలగించి, ముందుగా గుర్తిస్తే పూర్తిగా చికిత్స చేయవచ్చన్న అవగాహన కల్పించడం, రూ.5–6 లక్షల విలువైన చికిత్సను ఎన్టీఆర్ వైద్య సేవ, టీటీడీ ప్రాణదానం నిధుల ద్వారా పైసా ఖర్చు లేకుండా అందించడం ఈ కార్యక్రమ లక్ష్యం.

మొదటి దశలో భాగంగా తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో పల్లెపల్లెకు తిరుగుతున్న పింక్ బస్ ద్వారా ఇప్పటివరకు దాదాపు 770 క్యాంపులు నిర్వహించారు. 43 వేలమందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ ఉండొచ్చనే అనుమానంతో 4,500 మందిని మరిన్ని పరీక్షల కోసం స్విమ్స్‌కు రిఫర్ చేయగా, వీరిలో దాదాపు 500 మందికి సంపూర్ణ చికిత్స అందించారు. పింక్ బస్సులో కేవలం క్యాన్సర్ స్క్రీనింగ్ మాత్రమే కాకుండా దంతవైద్యం, నేత్రవైద్యం, ఈఎన్‌టీ, పిల్లల వైద్య సేవలు కూడా అందిస్తూనే.. గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. 2018లో ప్రారంభమైన ఈ కాన్సెప్ట్, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంజీవని ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా రాష్ట్రమంతటా విస్తరించే యోచనలో ఉన్నారు. ప్రభుత్వ నిధులతోపాటు, టీటీడీ భక్తుల విరాళాలతో నడిచే ప్రాణదానం నిధులు, ఐవోసీఎల్, రిలయన్స్ వంటి సంస్థల కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ద్వారా అందించిన అత్యాధునిక పరికరాలను ఈ సేవలకు వినియోగిస్తున్నారు. బస్సులో 35 ఏళ్లు దాటిన ప్రతి మహిళకూ మామోగ్రఫీ ద్వారా రొమ్ము క్యాన్సర్ పరీక్ష, పాప్ స్మియర్ ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్ష, అల్ట్రాసౌండ్ స్కాన్, నోటి క్యాన్సర్ గుర్తింపునకు ఓరోస్కోప్ వంటి పరికరాలు అందుబాటులో ఉన్నాయి. బస్సులో పనిచేసే వైద్యులు, సాంకేతిక నిపుణులు అందరూ మహిళలే కావడం విశేషం. డ్రైవర్, భద్రతా సిబ్బంది వినా మిగతా వారంతా మహిళలే. గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఆసుపత్రులకు వెళ్లే అవకాశం తక్కువగా ఉండే వారికి, దంత సమస్యలు, కంటి, చెవి జబ్బులకు కూడా ఇక్కడే పరీక్షలు, చికిత్స అందుతున్నాయి. క్యాంపులకు వచ్చే వారిలో 70 శాతం మంది పెద్దగా చదువుకోని వారేనని, క్యాన్సర్ అనే పదం వినగానే భయపడిపోతారని వైద్యాధికారులు చెబుతున్నారు. అందుకే క్యాంపులను "జనరల్ హెల్త్ క్యాంప్"గా పిలుస్తూ ప్రజలను ఆకర్షిస్తున్నారు. నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ –ఈ మూడింటిపైనే ప్రధానంగా అవగాహన కల్పిస్తున్నారు. పొగాకు వాడకం మానేయడం ద్వారా నోటి క్యాన్సర్‌ను, కుటుంబ చరిత్ర ఉన్నవారు ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారా రొమ్ము క్యాన్సర్‌ను నివారించే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. జాతీయస్థాయిలో చూసినా, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ రేటు ఇప్పటికీ చాలా తక్కువగా ఉందని, అవగాహన లేమే ప్రధాన కారణమని పలు అధ్యయనాలు వెల్లడించాయి. దేశవ్యాప్తంగా గ్రామీణ మహిళల్లో అత్యధికులు స్క్రీనింగ్ కార్యక్రమాల గురించి తెలియకపోవడం వల్లే పరీక్షలకు దూరంగా ఉంటున్నారని తెలుస్తోంది.

అయితే, పింక్ బస్ పథకం ఆచరణలో మంచి ఫలితాలు ఇస్తున్నా, నిర్వహణలో సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగితేనే దీని ప్రయోజనం పూర్తిస్థాయిలో అందుతుందని, కానీ ప్రస్తుతం స్థానిక నేతల సహకారం లభించిన రోజుల్లో మాత్రమే బస్సు గ్రామాలకు వెళ్తుండటం, స్థానిక సమన్వయ లోపంవల్ల ఏర్పాట్లు సక్రమంగా జరగకపోవడం వంటి సమస్యలున్నట్టు నిపుణులు గుర్తించారు. వైద్య, ఆరోగ్య శాఖ, స్విమ్స్ అంకాలజీ విభాగం, దేశంలోనే అతిపెద్ద క్యాన్సర్ ఆసుపత్రి అయిన టాటా ట్రస్ట్ క్యాన్సర్ ఆసుపత్రి –ఈ మూడు సంస్థలూ సమన్వయంతో పనిచేస్తేనే ఈ సేవలు నిజమైన ప్రయోజనం చేకూర్చగలవు. లేకుంటే అవగాహన కల్పించే వేదికగానే మిగిలిపోయే ప్రమాదముంది. దేశవ్యాప్తంగా జాతీయ క్యాన్సర్ గ్రిడ్ 300కు పైగా కేంద్రాలతో ఏర్పాటైనప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో స్క్రీనింగ్ నుంచి చికిత్స వరకూ సమగ్రమైన రిఫరల్ వ్యవస్థ ఇప్పటికీ బలహీనంగానే ఉందని ఆరోగ్య రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పింక్ బస్ వంటి పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ నిర్ధారణ ఆలస్యాన్ని తగ్గించే దిశగా ముఖ్యమైన అడుగు అయినప్పటికీ, వీటిని శాశ్వత ప్రాతిపదికన, స్థిరమైన నిధులు, సిబ్బంది, స్థానిక సమన్వయంతో నడిపించినప్పుడే క్యాన్సర్ మరణాల రేటును సమర్థంగా తగ్గించగలమని ఆరోగ్య రంగ నిపుణులు సూచిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా ఈ సేవలను విస్తరించాలన్న ప్రభుత్వ లక్ష్యం సాకారమైతే, గ్రామీణ ఆరోగ్య రంగంలో ఇది ఒక మార్గదర్శక నమూనాగా నిలిచే అవకాశం లేకపోలేదు! ■



ఏకాంతంలో మనసు అల్లుకునే ఆలోచనలే, రేపటి మన నిజస్వరూపానికి బీజాలు. లోలోపల సాకులు అల్లుకునేవాడు, బయటి ప్రపంచానికీ సాకులనే బహుమతిగా ఇస్తాడు - ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. ఏకాంతపు నిశ్శబ్దంలో నాటిన విత్తనమే, గుంపు మధ్య పంట రూపంలో పండుతుంది. అందుకే, ఒంటరిగా ఉన్నప్పుడు మనసుకు ఏం తినిపిస్తున్నామో గమనించుకోవడం అవసరం - ఎందుకంటే ఆ ఆహారమే, రేపు మన మాటల్లో, చేతల్లో ప్రతిబింబిస్తుంది.

-మహాదేవ

## వింతల్లో వింతలు

# బ్లాక్ విడోస్!



రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలో సైనికులు మరణిస్తే, వారి జీవిత భాగస్వాములకు ప్రభుత్వం 50 లక్షలనుంచి 80 లక్షల రూబుళ్ల (సుమారు రూ.55 లక్షల నుంచి రూ.90 లక్షలు) పరిహారం అందిస్తుంది. ఈ నియమాన్నే కొందరు మహిళలు దుర్వినియోగం చేస్తున్నారని రష్యా మీడియా వెల్లడించింది. యుద్ధానికి వెళ్లే బలహీన మనస్తత్వం కలిగిన పురుషులను మోసపూరితంగా వివాహం చేసుకుని, వారు మరణించిన వెంటనే పరిహారం సొమ్మును కాజేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. సెయింట్ పీటర్స్‌బర్గ్‌కు చెందిన మరియా అనే మహిళ, తన తండ్రి యుద్ధంలో మరణించే వరకూ ఆయన సైన్యంలో చేరిన విషయమే తనకు తెలియదని, ఆయన వివాహం చేసుకున్న మహిళ కూడా తనకు తెలియదని సీఎన్ఎన్‌తో పంచుకున్నారు. ఈ ధోరణి ఆన్‌లైన్‌లో బహిరంగంగా చర్చనీయాంశంగా మారగా, దీన్ని ప్రోత్సహించినట్టు వ్యాఖ్యానించిన ఓ రియల్ ఎస్టేట్ ఏజెంట్‌పై చట్టపరమైన చర్యలు కూడా తీసుకున్నారు.

# లంక బౌలర్లపై గుర్నూర్ విధ్వంసం



**కొలంబో:** శ్రీలంక ఎలెవన్‌తో జరుగుతున్న వార్మప్ మ్యాచ్‌లో భారత పేసర్ గుర్నూర్ బ్రార్ బ్యాట్‌తో సంచలనం సృష్టించాడు. ప్రధానంగా బౌలర్‌గా జట్టులో ఉన్న గుర్నూర్.. రెండో రోజు ఆట చివర్లో లంక బౌలర్లపై విరుచుకుపడి సిక్సర్ల వర్షం కురిపించాడు. కేవలం 18 బంతుల్లోనే అజేయంగా 36 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు.

- బౌలర్ కాదు.. బ్యాట్‌తో 'సిక్సర్ల బ్రార్'!
- ఒకే ఓవర్‌లో నాలుగు భారీ సిక్సర్లు
- 18 బంతుల్లోనే అజేయంగా 36 పరుగులు
- రెండో రోజు ముగిసేనలికి భారత్ 357/6

రెండో రోజు చివరి ఓవర్‌లో శ్రీలంక స్పిన్నర్ దిలుమ్ సుదీర బౌలింగ్‌కు దిగాడు. తొలి బంతికి దేవదత్ పడిక్కల్ సింగిల్ తీసి గుర్నూర్‌కు స్ట్రైక్ ఇచ్చాడు. ఆ తర్వాత గుర్నూర్ తన బ్యాట్‌కు పనిచెప్పాడు. వరుస బంతుల్లో రెండు భారీ సిక్సర్లు బాది లంక శిబిరాన్ని షాక్‌కు గురిచేశాడు. ఆ తర్వాత పడిక్కల్‌కు సింగిల్ తీసే అవకాశం వచ్చినా గుర్నూర్ తనపై నమ్మకంతో దానిని తిరస్కరించాడు. మిగిలిన రెండు బంతులను కూడా భారీ సిక్సర్లుగా మలిచి ఓవర్‌ను అదిరిపోయే రీతిలో ముగించాడు. దీంతో ఆ ఓవర్‌లో తాను ఎదుర్కొన్న ఐదు బంతుల్లోనే నాలుగు సిక్సర్లు బాది ప్రేక్షకులను అలరించాడు. గుర్నూర్ మెరుపులతో భారత్ భారీ స్కోరు దిశగా దూసుకెళ్లింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ ఆరు వికెట్ల నష్టానికి 357 పరుగులు చేసింది. అంతకుముందు శ్రీలంక క్రికెట్ ఎలెవన్ తొలి ఇన్నింగ్స్‌ను 363 పరుగుల వద్ద ఎనిమిది వికెట్లు కోల్పోయి డిక్లేర్ చేసింది. బంతితో ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టాల్సిన గుర్నూర్.. ఈసారి బ్యాట్‌తో లంక బౌలర్లకు చుక్కలు చూపించడం వార్మప్ మ్యాచ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# పదేళ్ల తర్వాత మళ్లీ జావెలిన్ మెరుపు

- అండర్-20 ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో ఆశిష్ యాదవ్‌కు రజతం
- 74.09 మీటర్ల త్రోతో సీజన్ బెస్ట్ నమోదు
- 2016లో నీరజ్ స్వర్ణం.. ఇప్పుడు ఆశిష్ రజతం
- జావెలిన్‌లో భారత్‌కు రెండో ప్రపంచ అండర్-20 పతకం




**న్యూఢిల్లీ:** భారత జావెలిన్ త్రోలో మరో యువ కెరటం దూసుకొచ్చింది. అండర్–20 ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో 19 ఏళ్ల భారత అథ్లెట్ ఆశిష్ యాదవ్ అద్భుత ప్రదర్శనతో రజత పతకాన్ని సొంతం చేసుకున్నాడు. పదేళ్ల క్రితం ఇదే వేదికపై నీరజ్ చోప్రా స్వర్ణంతో చరిత్ర సృష్టించగా.. ఇప్పుడు ఆశిష్ రజతంతో ఆ ఘనతను కొనసాగించాడు. ఫైనల్లో ఆరంభం నుంచే ఆశిష్‌కు గట్టి పోటీ ఎదురైంది. తొలి రౌండ్‌లో 69.96 మీటర్ల దూరం జావెలిన్‌ను విసిరిన అతడు.. మూడో ప్రయత్నంలో మరింత మెరుగైన ప్రదర్శన చేశాడు. ఏకంగా 74.09 మీటర్ల దూరం విసిరి తన సీజన్ అత్యుత్తమ ప్రదర్శనను నమోదు చేశాడు. ఇదే త్రో అతడికి రజత పతకాన్ని ఖాయం చేసింది. దక్షిణాఫ్రికాకు చెందిన జాన్ హైడ్రిక్ హైమన్స్ 80.50 మీటర్ల భారీ త్రోతో స్వర్ణ పతకాన్ని దక్కించుకున్నాడు. డొమినికాకు చెందిన అడ్డిసన్ జేమ్స్ 73.89 మీటర్లతో కాంస్య పతకం సాధించాడు. జేమ్స్‌పై కేవలం 20 సెంటీమీటర్ల ఆధిక్యంతో ఆశిష్ రెండో స్థానాన్ని నిలబెట్టుకోవడం విశేషం.

## నీరజ్ బాటలో ఆశిష్

అండర్–20 ప్రపంచ ఛాంపియన్‌షిప్స్ జావెలిన్ త్రోలో భారత్‌కు ఇది రెండో పతకం. 2016లో పోలాండ్‌లోని బైడ్‌గోస్జ్‌లో జరిగిన ఛాంపియన్‌షిప్స్‌లో నీరజ్ చోప్రా 86.48 మీటర్ల త్రోతో స్వర్ణ పతకం సాధించి ప్రపంచ జూనియర్ రికార్డు నెలకొల్పాడు. అదే ఈవెంట్‌లో భారత్‌కు తొలి పతకం. సరిగ్గా పదేళ్ల తర్వాత ఆశిష్ యాదవ్ రజతంతో మ–రోసారి భారత జావెలిన్ సత్తాను ప్రపంచ వేదికపై చాటాడు. నీరజ్ చోప్రా తర్వాత ఈ విభాగంలో పతకం సాధించిన రెండో భారత అథ్లెట్‌గా ఆశిష్ ప్రత్యేక గుర్తింపు పొందాడు.




# వరల్డ్‌కప్ స్టార్‌కు గాయం

## ఆసియా కప్‌పై అనుమానం!

### తొడ కండరాల గాయంతో జెమీమా రోడ్రిగ్స్‌కు ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** ఆసియా కప్ సమీపిస్తున్న వేళ భారత మహిళల క్రికెట్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కీలక మిడిలార్డర్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ తొడ కండరాల గాయానికి గురైంది. ఇంగ్లండ్‌లో జరుగుతున్న 'ది హండ్రెడ్' లీగ్‌లో సదరన్ బ్రేవ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమె గాయం కారణంగా టోర్నీ నుంచి వైదొలిగింది. దీంతో త్వరలో జరగనున్న మహిళల ఆసియా కప్‌లో జెమీమా ఆడుతుందా? లేదా? అన్న సందేహాలు నెలకొన్నాయి. స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో కీలక ఇన్నింగ్స్‌లతో ఆకట్టుకున్న జెమీమా.. భారత బ్యాటింగ్ విభాగంలో కీలక ఆటగాడిగా ఎదిగింది. మిడిలార్డర్‌లో పరిస్థితులకు అనుగుణంగా ఇన్నింగ్స్‌ను నిర్మించడంలో ఆమెకు మంచి పేరుంది. అలాంటి కీలక ఆటగాడు ఆసియా కప్‌కు ముందు గాయపడటం భారత జట్టు యాజమాన్యాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. ఆసియా క్రికెట్ మండలి ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 28 నుంచి యూఏఈ వేదికగా మహిళల ఆసియా కప్ ప్రారంభం కానుంది. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్––పాకిస్థాన్ మ్యాచ్ సెప్టెంబర్ 5న జరగనుంది. ఈలోగా జెమీమా పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధిస్తుందా అన్నది కీలకంగా మారింది.

## రూ.76 లక్షలకు కొనుగోలు

జెమీమా రోడ్రిగ్స్‌ను సదరన్ బ్రేవ్ జట్టు సుమారు రూ.76 లక్షలకు దక్కించుకుంది. అంచనాలకు తగ్గట్టుగానే ఆమె 'ది హండ్రెడ్'లో నిలకడగా రాణించింది. ఆరు మ్యాచ్‌ల్లో 143 పరుగులు చేసి ఆకట్టుకుంది. రెండుసార్లు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచింది. సదరన్ బ్రేవ్ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో కొనసాగడంలోనూ ఆమె కీలక పాత్ర పోషించింది. అయితే నాకౌట్ దశకు ముందు తొడ కండరాల గాయం ఆమెను టోర్నీ నుంచి తప్పించింది. జెమీమా స్థానంలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ చార్లీ నాట్‌ను సదరన్ బ్రేవ్ జట్టులోకి తీసుకుంది. ప్రస్తుతం జెమీమా గాయం తీవ్రత, కోలుకోవడానికి పట్టే సమయంపైనే భారత జట్టు దృష్టి నిలిచింది. ఆసియా కప్‌కు ఇంకా కొంత సమయం ఉన్నప్పటికీ ఆమె ఫిట్‌నెస్ సాధించకపోతే భారత మిడిలార్డర్‌పై ప్రభావం పడే అవకాశముంది.

# హీరో కాదు.. బ్రాండ్‌గా మారుతున్న కిరణ్ అబ్బవరం

కిరణ్ అబ్బవరం కెరీర్‌ను గమనిస్తే ఇటీవల ఓ ఇంట్రెస్టింగ్ ట్రెండ్ కనిపిస్తోంది. అతని సినిమాల సంఖ్య కంటే ప్రాజెక్ట్ సెలెక్షన్ స్ట్రాటజీపై ఇండస్ట్రీలో ఎక్కువ డిస్కషన్ జరుగుతోంది. ముఖ్యంగా వరుసగా కొత్త డైరెక్టర్ లతో సినిమాలు చేయడం, ఒకేసారి సినిమా, వెబ్ సిరీస్, అలాగే దర్శకత్వ బాధ్యతలను కూడా తీసుకోవడం ద్వారా తన కెరీర్‌ను కేవలం హీరోగా కాకుండా ఒక క్రియేటివ్ బ్రాండ్‌గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నట్టుగా కనిపిస్తోంది.

సాధారణంగా వరుస సక్సెస్‌ల తర్వాత చాలా మంది హీరోలు సేఫ్ జోన్‌లోకి వెళ్లి, ఆల్రెడీ పేరు తెచ్చుకున్న డైరెక్టర్లతో వర్క్ చేయడానికి ఆసక్తి చూపిస్తారు. కానీ కిరణ్ అబ్బవరం మాత్రం కొత్త కథలు, కొత్త డైరెక్టర్లు, కొత్త ఫార్మాట్ల వైపు అడుగులు వేస్తుండటం భిన్నమైన స్ట్రాటజీగా మారింది. ఇది కమర్షియల్‌గా రిస్క్ అయినప్పటికీ, లాంగ్ టర్మ్ కెరీర్ బిల్డింగ్ పరంగా చూస్తే ఒక స్పష్టమైన ప్లాన్ ఉన్నట్టు కనిపిస్తోంది. చెన్నై లవ్ స్టోరీ సక్సెస్ తర్వాత స్వీయ దర్శకత్వంలో సినిమా చేస్తున్న కిరణ్, తాజాగా మరో కొత్త డైరెక్టర్ కు అవకాశమిచ్చినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన ఒకేసారి సినిమా షూటింగ్, వెబ్ సిరీస్ కమిట్‌మెంట్స్, అలాగే దర్శకత్వ పనులను బ్యాలెన్స్ చేస్తున్న తీరు కూడా గమనించదగ్గ అంశం. ఈ మల్టీటాస్కింగ్ విధానం కేవలం బిజీ షెడ్యూల్‌కు పరిమితం కాదు. థియేటర్ ఆడియన్స్ తో పాటూ ఓటీటీ ఆడియన్స్ ను కూడా చేరుకోవడం, క్రియేటివ్ కంట్రోల్ ను పెంచుకోవడం, ఫ్యూచర్ లో తన బ్రాండ్‌ను విస్తరించడం వంటి అంశాలు ఇందులో భాగంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కొత్త డైరెక్టర్లకు అవకాశాలు ఇవ్వడం కూడా మరో ఇంట్రెస్టింగ్ అంశం.

ఇటీవల టాలీవుడ్‌లో చాలా మంది యంగ్ డైరెక్టర్లు కొత్త కథలతో ముందుకు వస్తున్నారు. అయితే వారికి గుర్తింపు ఉన్న హీరోల సపోర్ట్ లభిస్తేనే ఆ ప్రాజెక్టులు వేగంగా ముందుకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో కొత్త టాలెంట్‌తో పనిచేయడానికి కిరణ్ చూపిస్తున్న ఆసక్తి, ఇండస్ట్రీలో క్రియేటివ్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేసే దిశగా కూడా చూడవచ్చు. అయితే ఈ స్ట్రాటజీలో ఛాలెంజెస్ కూడా తక్కువేమీ కాదు. కొత్త డైరెక్టర్లతో పని చేయడం అంటే స్క్రిప్ట్ డెవలప్‌మెంట్ నుంచి ఎగ్జిక్యూషన్ వరకు అనేక అనిశ్చితులు ఉంటాయి. అదే సమయంలో ఒకేసారి పలు ప్రాజెక్టులను నిర్వహించడం వల్ల వర్క్‌లోడ్, టైమ్ మేనేజ్‌మెంట్, క్వాలిటీ కంట్రోల్ వంటి అంశాలు కీలకంగా మారతాయి.అయినా, కిరణ్ అబ్బవరం ప్రస్తుతం తీసుకుంటున్న డెసిషన్స్ చూస్తే ఆయన టార్గెట్ కేవలం వరుస సినిమాలు చేయడం కాదని, కొత్త డైరెక్టర్లకు అవకాశమిస్తూ, మంచి కథలను ఆడియన్స్ వద్దకు తీసుకెళ్లే దిశగా, థియేటర్– ఓటీటీ రెండింటిలోనూ గుర్తింపు ఉన్న నటుడిగా, అవసరమైతే డైరెక్టర్ గానూ తన గుర్తింపును విస్తరించే మల్టీ డైమెన్షనల్ కెరీర్‌ను నిర్మించుకోవడమే అనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మున్ముందు ఈ ధోరణే ఆయనను ఇతర యంగ్ హీరోల నుంచి వేరు చేసే ప్రధాన అంశంగా మారే అవకాశం ఉంది.









PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com